**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 సంచిక : 258 శనివారం 30- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349




## ‘మహా’ విషాదం.

**ఇంటర్నెట్ డెస్క్:** మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి-చింఛ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.




# నీట్ పేపర్ లీక్‌పై సుప్రీం వ్యాఖ్య

**ఇంటర్నెట్ డెస్క్:** నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తాజాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. సివిల్స్ పరీక్షలు నిర్వహించే యూపీఎస్సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది.కోర్టు విచారణకు ఎన్‌టీఏ తరఫున సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు ఏర్పాటైన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ ఎలా లీక్ అయ్యిందని అన్నారు.ఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య తలెత్తిందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలనూ సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు.


కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది. ఇక ఈ అంశంపై సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21న నిర్వహించనున్న పరీక్ష కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.



## ఎల్‌నినో ఎఫెక్ట్..

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో ఈ ఏడాది వర్షాకాలంపై భారత వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఈసారి నైరుతి రుతుపవనాల వల్ల దేశవ్యాప్తంగా సాధారణం కంటే చాలా తక్కువ స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ప్రభావం అత్యంత బలంగా మారడమే ఇందుకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు. ఈ ఎల్‌నినో ముప్పు కారణంగా దేశవ్యాప్తంగా దాదాపు 50 శాతం వరకు వర్షపాత లోటు ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ విడుదల చేసిన 2026 నైరుతి రుతుపవనాల ముందస్తు అంచనాలు వెల్లడిస్తున్నాయి. గత ఐదారు సంవత్సరాలతో పోల్చి చూస్తే ఈసారి వర్షాలు చాలా తక్కువగా ఉంటాయని, 2018 నాటి కరవు పరిస్థితులు మళ్లీ పునరావృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని

2 లో



## మహానాడు 2026 విజయం.. మీ అందరికీ అంకితం:

**అమరావతి, మే 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు 2026 విజయవంతంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం స్పందించారు. మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కోట్లాది కుటుంబసభ్యుల ఆశీస్సులతో తాను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని ఆయన వివరించారు. ఈ మహానాడు ఘన విజయం టీడీపీ టీం కృషి అని స్పష్టం చేశారు.సమష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు

2 లో



## పీఏ ఖాతాలో అన్ని కోట్లా..?

**అమరావతి, మే 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** లిక్కర్ స్కామ్‌లో వైసీపీ నేతలు కోట్ల రూపాయిలు దోచుకున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ విమర్శించారు. ఈ స్కామ్‌లో వేళ్లన్నీ తాడేపల్లి పెత్తందారుల వైపే చూపిస్తున్నాయని మండిపడ్డారు. గొడ్డలి పార్టీకి ప్4 పథకం ఉందన్నారు. అవే.. పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్షిప్‌లని వ్యంగ్యంగా అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జేబులు నింపుకోవడమే గొడ్డలి పార్టీ ప్4 లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

శుక్రవారం రాజధాని అమరావతిలో కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ.. 2019-24 మధ్య వైఎస్ జగన్ పీఏ కె.నాగేశ్వర్ రెడ్డి (కేఎన్‌ఆర్) భార్య ఖాతాలోకి రూ.20 కోట్లు వచ్చాయని ఆరోపించారు. ఓ సాధారణ పీఏ కేఎన్‌ఆర్ ఖాతాలోకి అన్ని కోట్లు ఎలా వచ్చాయి? అని పట్టాభిరామ్ ప్రశ్నించారు. అలాగే బెంగళూ

2 లో

## పులి సంచారంపై

### పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**అమరావతి, మే 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పోలవరం అడవుల్లో పులి సంచారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో పులి కదలికలు గుర్తించిన అధికారులు, పులి సమీప గ్రామాల వైపు సంచరిస్తోందని వెల్లడించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2 లో

## డంపింగ్ యార్డుల రహితంగా ఏపీని మారుస్తాం:

**ఎన్టీఆర్ జిల్లా: మే 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులో ‘వేస్ట్ టు ఎనర్జీ’ ప్లాంట్లు ఉన్నాయని, కొత్తగా మరో ఆరు

2 లో




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్నక్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# ఎల్‌నినో ఎఫెక్ట్..

వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రుతుపవనాలు జూన్ రెండో వారంలో సకాలంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీనివల్ల జూన్, జులై నెలల్లో సాధారణ వర్షాలు కురిసినప్పటికీ.. ఆ తర్వాత వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పూర్తిగా తగ్గుముఖం పట్టే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ రుతుపవనాల లోటు ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తీవ్రంగా చూపే అవకాశం ఉంది. ఇక.. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే.. ఎల్‌నినో ప్రభావంతో రాయలసీమ జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ముప్పు పొంచి ఉంది. అలాగే దక్షిణ కోస్తాలో పాక్షికంగా వానల లోటు ఉండనుండగా.. ఉత్తర కోస్తా, ఉభయ గోదావరి జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆగస్టు, సెప్టెంబర్లలో వర్షాలు తగ్గుతాయి కాబట్టి వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేసుకోవడం ఉత్తమమని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నందున, రాబోయే రోజుల్లో నీటిఎద్దడి తలెత్తకుండా ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు కోరారు.

## మహానాడు 2026 విజయం.. మీ అందరికీ అంకితం: మంత్రి లోకేశ్

చేయగలమో టీడీపీ కుటుంబం నిరూపించిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు నాయుడు సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మనకు నేర్పారని చెప్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారని పేర్కొన్నారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ ఇప్పుడూ ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ మహానాడుకు వేదిక అయి.. పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై.. నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని చెప్పారు. స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం.. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం అని మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. కార్యకర్తలే అధినేత నినాదాన్ని పార్టీ జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రెండు రోజుల మహానాడుకు ఒక్క మైటీడీపీ యాప్‌లో 24.50 లక్షల డిజిటల్ అటెండెన్స్ నమోదు కావడం మరో రికార్డు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, , అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మహానాడు 2026 విజయం మీ అందరికీ అంకితం చేస్తున్నానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇది మీ విజయం అని మంత్రి లోకేశ్ వెల్లడించారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు.

## పీఏ ఖాతాలో అన్ని కోట్లా..?

రుతో సహా పలు ప్రాంతాల్లో అతడికి ప్లాట్లు ఎలా వచ్చాయని సందేహం వ్యక్తం చేశారు. జగన్ పీఏకు మూడు రాష్ట్రాల్లో ఆస్తులున్నాయని పట్టాభిరామ్ తెలిపారు. ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పీఏ కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. సిట్ కార్యాలయంలో గురువారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైన ఈ విచారణ రాత్రి వరకు కొనసాగింది. బుధవారం కూడా కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు విచారించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులకు కేఎన్ఆర్ పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు సమాచారం. 2019కి ముందు కేఎన్ఆర్ సాధారణ జీవితాన్ని గడిపారు. అయితే 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం హయాంలో అతడు వందల కోట్ల రూపాయిలకు అధిపతిగా మారినట్లు సిట్ గుర్తించింది. ఈ సందర్భంగా అతడి ఆస్తుల వివరాలతోపాటు కాల్‌డేటా ఆధారంగా సిట్ అధికారులు విచారణ చేపట్టారు.

## పులి సంచారంపై పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హనుమాన్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని అధికారులను ఆదేశించారు. చికిలింత పంచాయతీ పరిధిలోని ఒక పశువుల పాకపై పులి దాడి చేయగా, ఈ ఘటనలో 9 దూడలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అలాగే అడవికి సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలో కూడా పశువులపై దాడి జరిగినట్లు వెల్లడించారు. పులి సంచారంపై ఆధునిక సాంకేతికతతో నిఘా ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో నిరంతర అప్రమత్తత కొనసాగించాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీ శాఖకు స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు హనుమాన్ బృందాలను పంపాలని కూడా సూచించారు. మొత్తం ఆపరేషన్‌పై స్వయంగా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే కేంద్ర కార్యాలయం నుంచి సీనియర్ అధికారిని ఘటనాస్థలికి పంపాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పులి సంచారం ఉన్న గ్రామాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించాలని, ప్రజలు అనవసరంగా అడవుల్లోకి వెళ్లకూడదని హెచ్చరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పశువులను అడవి సమీపంలో కట్టివేయకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని చెప్పారు. బాధిత రైతులకు తక్షణ పరిహారం అందించామని, త్వరలో పూర్తి పరిహారం చెల్లిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## డంపింగ్ యార్డుల రహితంగా ఏపీని మారుస్తాం:

ప్లాంట్లను నెలకొల్పుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోగా 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ 5,385 టన్నుల చెత్తను కంపోస్ట్, బయోగ్యాస్‌గా మారుస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. కొండపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ను పరిశీలించగా, ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'ఏపీ ప్రజల నుంచి గత ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసింది. అయినా 150 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిపోయింది. ఆ చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగిస్తున్నాం. వచ్చే నెలాఖరు నాటికి అన్ని ప్లాంట్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం.

ఐదు కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల కోసం ఏపీ ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, ఇబ్రహీంపట్నంలో నూతన సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. విజయవాడలో ఉన్న ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం రూ.9.45 కోట్లతో ఉన్నతీకరిస్తోంది. మొత్తం ఐదు ప్లాంట్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 125 టన్నులు. ప్రతి యూనిట్‌ను రోజుకు 25 టన్నుల సామర్థ్యంతో రూపకల్పన చేశాం. ఒక్కో నూతన ప్లాంట్‌కు రూ.12.60 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇందుకు కేంద్రం, రాష్ట్రం, పట్టణ స్థానిక సంస్థలు, ప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూర్చనున్నారు. పురపాలక వ్యర్థాలను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. పట్టణ వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తాం. సుస్థిర వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి దిశగా కీలక అడుగు వేశాం. డంపింగ్ యార్డుల భారాన్ని తగ్గించేందుకు సీబీజీ ప్లాంట్లు దోహదపడతాయి. పట్టణ ఇంధన భద్రతను బలోపేతం చేసే ప్రాజెక్టుగా సీబీజీ ప్లాంట్లు ఉపయోగపడతాయి. దీర్ఘకాలిక పర్యావరణ, ఆర్థిక సుస్థిరతకు ఈ ప్రాజెక్ట్ భరోసా ఇస్తుంది. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడమే కూటమి ప్రభుత్వ విధానం' అని పేర్కొన్నారు.

## గుంటూరు రైల్వే స్టేషన్ గుర్తు తెలియని మృతదేహం కలకలం



క్రైమ్ కౌంటర్ న్యూస్....గురువారం ఉదయం గుంటూరు రైల్వే స్టేషన్ లోనీ 8వ నెంబర్ ప్లాట్ఫారం వద్ద గుర్తు తెలియని మృతదేహం ఉన్నది సుమారు 45-50 ఏళ్ల వయసు మృతున్ని వద్ద టైమ్సింగ్ గోల్డ్ కలర్ వాచ్ ఆకుపచ్చ, నలుపు డిజైన్ లుంగీ దొరికాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు మృతుని వివరాలు తెలిసినవారు ఈ నెంబర్ కి 92 47 5857 19 ఈ నెంబర్ ను సంప్రదించాలని పోలీసులు కోరారు ఈ ఈ ఘటనలో రైల్వే స్టేషన్ లో కలకలం రేగింది.....

## హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన పల్నాడు జిల్లా వాసి చిలకా నవీన్ కుమార్.




క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి. (జి.ఎం.కె.)- గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో గిన్నిస్ 'అచీవర్స్ మీట్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 దేశాల నుండి 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు కీబోర్డ్ ఆప కుండా వాయిస్తూ పోటీలలో పాల్గొన్నారు. అందులో కీబోర్డ్ వాయించుటలో ప్రతిభను చూపిన 777 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ కు ఎంపికయ్యారు. ఈ ప్రతిభావంతులకు సంగీత పాఠశాల వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి ఈ పోటీలలో గెలుపొంది ఎన్నికైన వారికి ఆయన గచ్చిబౌలి ఆడిటోరియంలో సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా నరసరావుపేట మండల,రావిపాడు గ్రామానికి చెందిన చిలకా నవీన్ కుమార్ గంట పాటు ఆపకుండా కీ బోర్డు వాయించి గెలుపొందారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు,స్కూల్ యాజమాన్యం,గ్రామ పెద్దలు నవీన్ కుమార్ ను అభినందించారు. తమ గ్రామానికి పేరు తెచ్చిన సందర్భంగా రావిపాడు గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఎంతో శ్రద్ధతో తనకి కీబోర్డు శిక్షణ ఇచ్చిన సంగీత పాఠశాల వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి కి,సంగీత మాస్టర్లకు నవీన్ కుమార్ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

## మండుటెండలలో ఉచిత మజ్జిగ తో ప్రజల దాహం తీరుస్తున్న బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బృందం



**ది 29 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల పట్టణంలోని ది కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బుధవారం నుంచి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కిక్కిరిసే జనసంచారం ఉన్న రహదారి లో మజ్జిగ పంపిణి చేసినందున సుమారు వెయ్యి మంది పైగా ఈ సేవలను అందుకొని దాహం తీర్చుకున్నారు. ఈ పంపిణీ కార్యక్రమం రోహిణి కార్తీ వరకు ఉంటుందని దీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఆర్మీ రవి, మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో అభినందనమని బ్యాంకుతో సంబంధం లేకుండా వారి సొంత నిధులతో వేసవికాలంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక ప్రజలు రోడ్లపై తిరగాలంటేనే భయపడుతున్నారు ఏదో ఒక పని మీద బయటకు వచ్చే ప్రజలకు ఈ విధంగా చల్లటి మజ్జిగ ఈ కొత్త పానెల్ ఏర్పాటు చేయటం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. ప్రజలు దాహం తీర్చుకొని అభినందిస్తున్నారు.

## గ్రీవెన్స్ డే నిర్వహించిన ఎమ్మెల్యే తెనాలి




**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్డు లో ఉన్న తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. పలు సమస్యలపై అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. సమస్యలు సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో క్యాడర్ మీటింగ్ నిర్వహించి పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు తదితర విషయాలపై వారితో చర్చించారు.

## వేటపాలెం ఇస్లాంపేట అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ కార్యక్రమం నిర్వహణ



**వేటపాలెం, మే 29 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండల పరిధిలోని ఇస్లాంపేట అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తిరుమల శెట్టి ఝూన్సీ పాల్గొని విద్య ప్రాముఖ్యత, బాలికల సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించారు. విద్యతోనే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ హారిక మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఉపాధి అవకాశాలు, జాబ్ మేళాలు, ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ కార్యక్రమాలపై వివరించారు. యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కిషోర్ బాలికలు, బాలురు, అంగన్వాడీ కార్యకర్తలు, సెక్టార్ సూపర్వైజర్ గ్లోరీ తబిత తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు నియోజకవర్గం కు సంబంధించి కొల్లూరు యం పి డి ఓ కార్యాలయము నందు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.వి. వినోద్ కుమార్ మరియు నియోజకవర్గం శాసన సభ్యులు నక్కా ఆనందబాబు



**ది 29 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిస్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేమూరు నియోజకవర్గం కు సంబంధించి కొల్లూరు యం పి డి ఓ కార్యాలయము నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వి. వినోద్ కుమార్ మరియు వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో నియోజకవర్గం వారీగా పి. జి. ఆర్. ఎస్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను మొదటగా నెల్లూరు మరియు బాపట్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ విజయవంతం అయినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఒక నెల ఒక నియోజకవర్గం 4 విజిట్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటగా వేమూరు నియోజకవర్గం, వేమూరు మండలంలో కార్యక్రమం మొదలు పెట్టి ఈ రోజు కొల్లూరు మండలంలో రెండవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈరోజు స్వీకరించిన అర్జీలను వెనువెంటనే అధికారులకు అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి అర్జీ చాలా ముఖ్యమైనదిగా భావించాలని ఆయన చెప్పారు. ఆ అర్జీలను ఈరోజే క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చూపాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి కొల్లూరులో పెద్ద పెద్ద చెట్లు, ఎలక్ట్రికల్ స్తంభాలు నేలకొరిగాయని ఆయన చెప్పారు. వాటిని వెంటనే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ శాఖ అధికారులు మండలంలో ఎక్కడా కూడా బ్యానర్లు ఉండకుండా వాటిని వెంటనే తొలగించాలన్నారు. ఈ బ్యానర్ల వల్ల నష్టం ఎక్కువగా జరుగుతుందని ఆయన చెప్పారు. బ్యానర్ తొలగింపులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రేపల్లె డి ఎల్ డి ఓ కు ఆయన సూచించారు.

మండలంలో సెన్సెస్ మరియు ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు మరియు డిప్యూటీ ఎంపీడీవోలకు సూచించారు. ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్క ఆనంద బాబు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ప్రతి సోమవారం జిల్లా కేంద్ర కార్యాలయంలో, మండల కార్యాలయాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సీఎంఓ లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంగళగిరిలో రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నార లోకేష్ ప్రతివారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. శాసనసభ్యులుగా ప్రతివారం పీజిఆర్ఎస్ లో పాల్గొనాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. నెలరోజులు పాటు ఒకే నియోజకవర్గంలో పిజిఆర్ఎస్ నిర్వహించి ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం కొరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వేమూరు నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా సమస్యల అర్జీలు తక్కువగా ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఆ అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు అర్జీదారుల వద్దకు వెళ్లి అర్జీకి పరిష్కార మార్గం చూపకుండా వాటిని ముసి వేస్తున్నారని, అట్టి చర్యలు వారి దృష్టికి వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ పరిస్థితి పునరావృతం అయిన ఎడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. వచ్చిన అర్జీలను సత్వరమే పరిశీలించి పరిష్కారం చూపాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మరియు వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రభాకర్, డి యం ఠ హెచ్ ఓ. డాక్టర్ ఎస్.విజయమ్మ, వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి మృతి పట్ల బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తీవ్ర సంతాపం



**ది 29 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, బాపట్ల మాజీ శాసనసభ్యులు శ్రీ గాదె వెంకటరెడ్డి హైదరాబాద్‌లోని వారి నివాసంలో కొద్దిసేపటి క్రితం కన్నుమూశారనే వార్త దిగ్భ్రాంతికి, విచారానికి గురిచేసిందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... గాదె వెంకటరెడ్డి సుదీర్ఘ కాలం పాటు ప్రజా జీవితంలో ఉంటూ, మంత్రిగా మరియు శాసనసభ్యుడిగా బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. వారి మరణం బాపట్ల ప్రాంతానికే కాకుండా, తెలుగు రాష్ట్రాల రాజకీయాలకూ తీరని లోటని అన్నారు. విలువలతో కూడిన సేవలు, రాజకీయాలు చేసిన వారి అనుభవం, మార్గదర్శకత్వం ఎంతో స్ఫూర్తిదాయకమైనవని గుర్తుచేసుకున్నారు. గాదె వెంకటరెడ్డి ఆత్మకు సద్గతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు, సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

## భార్య మీద కత్తి తో మెడ పైన దాడి చేసిన రమేష్ కు 12 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించిన కోర్ట్



**ది 29 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఈ నెల 28 వ తేదీన చింతయాపాలెం గ్రామంలో యెనుమల నాగమణి మీద భర్త రమేష్ కత్తి తో మెడ మీద దాడి చేశాడు అనే పిర్యాదు మీద కర్లపాలెం పోలీస్ స్టేషన్ లో రమేష్ పై హత్యయత్నం కేసు ఎతీ అశీ: 75/2026 బ/ం 109(1) దీచీూ గా నమోదు చేసి ముద్దాయి యెనుమల రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 38 సం లు, చింతయపాలెం గ్రామానికి చెందిన వారిని ది 29 వ తేదీన అరెస్ట్ చేసి బాపట్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి ముందు హాజరుపరచగా 12 రోజులు జ్యూడిషల్ రిమాండ్ విధించి బాపట్ల సబ్ జైలుకి పంపడం జరిగింది.

## బాలికలపై జరుగుతున్న దాడులను మరియు లైంగిక వేధింపులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచాలి : గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్

**ది 29 మే 2026. (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామంలో ఈ రోజున గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో, సరోజిని నాయుడు బాలల పార్లమెంట్ గ్రూప్ సబ్యులకు లైంగిక వేధింపులను నివారించే చైతన్యం పెరగాలి అనే అంశం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ బాలికలపై నిత్యం అనేక రకాల దాడులు జరుగుతూనే ఉన్నాయని ప్రసార మాధ్యమాల ద్వార చూస్తూనే ఉన్నాం ముఖ్యంగా ఆడపిల్లల పై జరిగే అఘాయిత్యాలు లైంగిక హింస, లైంగిక వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, నిర్బంధ బాల్య వివాహాలు, డిజిటల్ వేధింపులు, ఆన్ లైన్ వేధింపులు, సైబర్ బుల్లీయింగ్ వంటి అనేక రూపాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఇవి బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపి, సామాజిక భద్రతకు ముంపుగా మారుతున్నాయని ఈ సమస్యల నివారణకు కుటుంబం, సమాజం, ప్రభుత్వం సమిష్టిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం 2012 అనేది వేధింపులకు గురైన బాధితులు తమ హక్కులను కాపాడుకోవడానికి బాధితులకు అండగా నిలిచే ఒక బలమైన చట్టం అని ఇది వేధింపులకు గురైన బాధితుల హక్కులను పరిరక్షించడంలో న్యాయస్థానాలకు మరియు పోలీసులకు దిశా నిర్దేశం చేస్తుందని ఈలైంగిక వేధింపులు ఈమధ్య స్పష్టంగా కంటికి కనిపించే వాటికి మించి అనేక రూపాల్లో జరుగుతున్నాయని అవి కేవలం లైంగిక వేధింపులు మాత్రమే కాకుండా వివక్షాపూరిత, మానసిక, శారీరక, ఆన్‌లైన్ / సైబర్ వేధింపులు, పని ప్రదేశంలో ప్రతికూల ప్రవర్తన వంటివి కూడా జరుగుతున్నాయని ఇటువంటి నేరాల నుండి పిల్లలకు రక్షణగా ఈ పోక్సో చట్టం 2012 ఉందని తెలిపారు. తరువాత మేకల విజయ కుమారి ఆషా వర్కర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా, "లైంగిక నేరాల నుండి పిల్లలరక్షణ చట్టం, 2012" రావటం అని



మనదేశ జనాభాలో 40 శాతం మంది 18 ఏళ్లలోపు వయస్సు పిల్లలు ఉన్నారని బాలలపై శరీర వేధింపులకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు లేకపోవడంతో, 2007లో సర్వే చేసిన పిల్లలలో 53 శాతం మందికి పైగా తాము ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రకాల వైద్యం వేధింపులకు గురౌతున్నారని, ఈ చట్టంలో నిర్దేశించిన శిక్షలు కూడా కఠినంగా ఉండి, నేరం యొక్క తీవ్రతకు అనుగుణంగా ఉంటాయనీ అలానే బాల్య వివాహాల గురించి, ప్రజలందరిలో ఇంకా చైతన్యం పెరగాలని, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు వివరించి ఎప్పుడైనా ఇటువంటి సంఘటన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలని లేదంటే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలని ఇటువంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ భవిష్యత్ తరాలు బాగు కోసం ఈ గుడ్ షెఫర్డ్ సంస్థ చేస్తున్న పనులకు ప్రజలందరూ సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సరోజినీ నాయుడు బాలల పార్లమెంట్ సభ్యులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.


## ఈరోజు బడిలో చేరిక.. రేపటి విజయానికి తొలి అడుగు" ఎమ్మెల్యే మాలకొండయ్య



**చీరాల మే 29 (క్రైమ్ కౌంటర్):** చీరాల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బడీ పిలుస్తుంది 2026-27" కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేరాల మసీద్ సెంటర్ నుంచి పేరాల మున్సిపల్ హైస్కూల్ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొని విద్యా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య విద్యార్థులతో ముచ్చటిస్తూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. ప్రతి చిన్నారికి విద్య హక్కు అని, బడి ఈడు వచ్చిన ప్రతి బాలబాలికను పాఠశాలలో చేర్పించడమే "బడీ పిలుస్తుంది" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ వంటి సదుపాయాలు అందిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు, ఉజ్వల అవకాశాలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. "ఈరోజు బడిలో చేరిక.. రేపటి విజయానికి తొలి అడుగు" అంటూ విద్యార్థులకు సందేశమిచ్చారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో చర్యలు కనిపించడం లేదని ప్రజల ఆవేదన



**చీరాల మే 29 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల హెచ్చరికలు, పత్రికల్లో వరుస కథనాలు వెలువడుతున్నప్పటికీ అక్రమ రవాణాను అరికట్టడంలో ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం బైపాస్ రోడ్ల వెంట ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలింపు నిరంతరంగా సాగుతోంది. ముఖ్యంగా అధిక వేగంతో దూసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు రహదారులపై ప్రయాణించే ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రింబవళ్లు చట్టాన్ని లెక్కచేయకుండా ట్రాక్టర్లు తిరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు అక్రమ ఇసుక రవాణాపై ప్రచారం, తనిఖీలు జరుగుతున్నాయని చెబుతుండగా, మరోవైపు ఎటువంటి నియంత్రణ లేకుండా రవాణా కొనసాగుతుండటం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. "చట్టం తమ చుట్టం" అన్నట్టుగా అక్రమ రవాణాదారులు వ్యవహరిస్తుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రమాదకరంగా నడుస్తున్న వాహనాలపై చర్యలు చేపట్టి ప్రజలకు భద్రత కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం

## తాడిపత్రిలో 'ఆపరేషన్ దండాయన'పై విస్తృత అవగాహన






**తాడిపత్రి మే 29 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పట్టణంలో మహిళలు, చిన్నారుల భద్రతే ధ్యేయంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, వారి భద్రతను మరింత బలోపేతం చేయడం కోసం జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపిఎస్ ఆదేశాల మేరకు "ఆపరేషన్ దండాయన" కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో ధైర్యాన్ని, స్వీయరక్షణ భావనను పెంపొందించడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.?ఈ సదస్సులో భాగంగా స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్, శక్తి టీమ్ పనితీరు మరియు పోలీస్ అత్యవసర సేవల వినియోగంపై మహిళలకు కూలంకషంగా వివరించారు. గృహహింస, మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు మరియు ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల మహిళలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా సాంకేతిక భద్రతపై మాట్లాడుతూ.. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని, బ్యాంక్ వివరాలను ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు.

?అలాగే మహిళల చట్టపరమైన హక్కులు, పోక్సో చట్టం, ఆస్తి హక్కులపై అవగాహన కల్పించారు. ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య లేదా వేధింపులు ఎదురైతే వెనుకాడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100 లేదా 112 నంబర్లను సంప్రదించాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## చీరాలలో ప్రజా దర్బార్ నిర్వహణ..

### ప్రజల సమస్యలు స్వీకరించిన ఎమ్మెల్యే మాలకొండయ్య



**చీరాల, మే 29 (క్రైమ్ కౌంటర్)**: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరై ప్రజల నుండి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొత్తం 31 అర్జీలు అందగా, వాటిలో ఇంటి నిర్మాణాలు మరియు ఇంటి స్థలాలకు సంబంధించిన 11 అర్జీలు, పింఛన్ల కోసం 15 అర్జీలు, ఇతర పలు సమస్యలపై 5 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం పరుచూరి నాగబాబు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తప్పక నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా ఆదరణ పొందుతుందని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరుచూరి నాని (నాగబాబు ) శుక్రవారం అన్నారు . పెన్షన్లు, ఎన్టీఆర్ వైద్య సేవ, మూడు సిలిండర్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు, సకాలంలో రేషన్, తదితర పథకాలు ప్రజా ఆదరణ పొందినవి అని నాని అన్నారు . చంద్రన్న లోకేష్ అన్న ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గాన్ని ప్రవీణ్ అన్న అభివృద్ధి పథంలో తీసుకుపోతూ రాష్ట్రంలో యువ ఎమ్మెల్యేగా పార్టీ అధిష్టానంతో మన్ననలను పొందుతూ తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారని తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అతిపెద్ద విజయం చేకూర్చాలని ఆయన తెలిపారు.

## బాపట్ల సూర్యలంక బీచ్ ని హంగులతో, వసతులతో మరియు అపూర్వమైన రూపు తో దిద్దుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐఏఎస్

**ది 29 మే 2026. (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకుల భద్రత, సౌకర్యాల కోసం నూతన వసతులు అందుబాటులోకి రానున్నాయి. తీర ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన బీచ్ టూరిజం ఆఫీస్, మెడికల్ ఎమర్జెన్సీ సెంటర్లను శనివారం ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సూర్యలంక తుఫాన్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటకులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. టూరిజం ఆఫీస్ ద్వారా పర్యాటక సమాచారంతో పాటు హైస్పీడ్ ఇంటర్నెట్, వైఫై సేవలు అందుబాటులో ఉంటాయి. బీచ్ భద్రతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక సెక్యూరిటీ నెట్‌వర్క్‌తో పాటు ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేందుకు మెడికల్ ఎమర్జెన్సీ సెంటర్‌ను సిద్ధం చేశారు. ఇక్కడ వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి అత్యవసర మందులు, ప్రథమ చికిత్స సేవలు అందించనున్నారు. పర్యాటకుల తాగునీటి అవసరాల కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశారు. సూర్యలంకకు వచ్చే పర్యాటకుల రక్షణ, సౌకర్యాల పరంగా ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట టూరిజం అధికారి ఆనంద్ పాల్, డీపీవో ప్రభాకర్, ఎంపీడీవో బాబురావు, డీఎంహెచ్ఓ విజయమ్మ, డీసీహెచ్ కోఆర్డినేటర్ పద్మావతి, ఐటీ మేనేజర్ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.




## శంకర నేత్ర వైద్యశాల వారి ఉచిత వైద్య శిభిరం.



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె)**–శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని -- గుంటూ రు ఆధ్వర్యంలో ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సహకారంతో ఉచిత మెగా కంటి మరియు ఇఎన్ టి వైద్య శిబిరం శనివారం నిర్వహించబడనుందని నిర్వాహకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణుడు డా. షేక్ వహీం మీరా పాల్గొని చెవి,ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించబడతాయని తెలిపారు.ఈ శిబిరం 30 వ తేదీ శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పల్నాడు జిల్లా రెంటచింతల మండలం వైఆర్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించబడుతుందన్నారు.ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యాజమాన్యం కోరారు. మరింత వివరాల కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. 9885578652, 94929 06050.

## ఢిల్లీ నుంచి గల్లీ వరకు మహిళలదే కీలక పాత్ర"

### మహిళా రిజర్వేషన్‌పై టీడీపీ నిర్ణయానికి మహిళల కృతజ్ఞత ర్యాలీ




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి :జి.ఎం.కె.)** మహిళలకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం దేశ రాజకీయాల్లోనే కొత్త అవకాశాలకు దారితీసిందని పలువురు మహిళా నాయకులు అభిప్రాయపడ్డారు.శుక్రవారం నరసరావుపేట టిడిపి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబును కలిసి తమ ఆనందం పంచుకున్నారు.రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం తెలుగు ఆడపడుచులపై తెలుగుదేశం ప్రభుత్వానికి ఉన్న ప్రేమభిమానాలు, భాద్యతను తెలియచేస్తుందని అన్నారు.ఆనాడు ఎన్. టి.రామారావు ఆడపిల్లకు ఆస్థిలో హక్కు కల్పిస్తే ఈనాడు చంద్రబాబు మహిళభివృద్ధి కొరకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారికాళ్లపై వారు నిలబడేలాగున ఆత్మ ధైర్యాన్ని నింపి మరలా 33 శాతం రిజర్వేషన్లు తెచ్చి మహిళాభివృద్ధికి పాటుపడుతున్నారని ఆనందం వ్యక్తం చేసారు.మహిళలు కేవలం ఓటర్లుగానే కాకుండా పాలనలో భాగస్వాములుగా ఎదగాల్సిన అవసరం ఉందని అందుకు వారికి 33 శాతం రాజకీయ రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

డిజిటల్ మహానాడు వేదికగా ప్రకటించిన ఈ తీర్మానం గ్రామీణ ప్రాంత మహిళల్లో కూడా రాజకీయ చైతన్యాన్ని పెంచుతుందని నాయకులు తెలిపారు. ఇప్పటి వరకు రాజకీయాల్లో ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లభించని అనేక మంది మహిళలకు ఈ నిర్ణయం కొత్త దారులు చూపిస్తుందని అన్నారు.మహిళలకు సముచిత ప్రాతినిధ్యం లభిస్తే ప్రజా సమస్యలపై మరింత సున్నితంగా స్పందించే పాలన సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు."మహిళా శక్తికి గౌరవం ఇచ్చిన పార్టీ టీడీపీ మాత్రమే" అంటూ నినాదాలు చేశారు.పలువురు మహిళలు మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలకు మరింత అవకాశాలు రావడం ద్వారా యువతుల్లో కూడా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రదర్శన సందర్భంగా మహిళలు పసుపు కండువాలు ధరించి,పార్టీ జెండాలు ఊపుతూ భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని గుంటూరు రోడ్ అంతటా నినాదాలతో సందడి నెలకొంది. ర్యాలీ వెళ్లే మార్గంలో స్థానిక ప్రజలు మహిళలను అభినందిస్తూ స్వాగతం పలికారు.పలుచోట్ల మహిళలు సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం మహిళా భద్రత,విద్య, ఉపాధి,ఆర్థిక స్వావలంబన కోసం ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని నాయకులు పేర్కొన్నారు.ఇప్పుడు రాజకీయ రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తీసుకురావడం ద్వారా మహిళలను పాలనా వ్యవస్థలో కీలక భాగస్వాములుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు.

మహిళలకు రాజకీయ అవకాశాలు పెరగడం వల్ల స్థానిక సమస్యల పరిష్కారంలో మరింత వేగం వస్తుందని మహిళా కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. గ్రామీణ మహిళలు కూడా నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు ముందుకు రావడం సమాజాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.మహిళల నిర్ణయాధికారాన్ని పెంచే దిశగా ఈ తీర్మానం కీలకంగా మారుతుందని తెలిపారు.ఇంటి బాధ్యతలతో పాటు సమాజ సేవలో కూడా మహిళలు సమర్థంగా ముందుంటున్నారని అలాంటి మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజలకు మరింత చేరువైన పాలన అందుతుంది అని పలువురు మహిళా నాయకులు వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా రాష్టం లోని మహిళలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా విభాగ నాయకులు,మహాశక్తి సభ్యులు,వీర మహిళలు,యువ నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 178 శనివారం 30- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత



**గుడ్లూరు క్రైంకౌంటర్ ప్రతినిధి,**మండలం లోని పూరేటిపల్లికి చెందిన నవమణికి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మార్కాపురం రీజనల్ మేనేజర్ ఈ. వెంకటేశ్వర్లు శుక్రవారం రూ 2లక్షల చెక్కును శుక్రవారం అందజేశారు. దారకానిపాడు ఏపీజిబి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాపథకం ఖాతాదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు ఇందులో భాగంగా నవమణి భర్త పరిశుద్ధ రావుబ్యాంకులో సేవింగ్స్ ఖాతా కలిగి ఉన్నట్లు తెలిపారు. దీనితో ఆయన ఈ పథకం కింద ఏడాదికి రూ.436లు ప్రీమియమును చెల్లిస్తున్నట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు గుండెపోటుతో ఆయన మృతి చెందడంతో ఆయన భార్య నవమణికి ఈ మొత్తము అందజేసినట్లు వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ హరికృష్ణ ప్రసాద్, రీజనల్ కార్యాలయం సీనియర్ మేనేజర్ వి. భువనేశ్వ ర్ పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నిమాస్ అడ్వెంచర్ క్యాంప్‌కు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ క్యాడెట్ ఎంపిక




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ప్రకాశం జిల్లా కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థి డి. వెంకట రవీంద్ర జాతీయ స్థాయి "ఎస్‌పీఎల్ అడ్వెంచర్ కోర్స్-6" క్యాంప్‌కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రతిష్టాత్మక శిక్షణా శిబిరం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని డిరాంగ్‌లో గల నిమాస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్) కేంద్రంలో మే 31 నుండి జూన్ 9, 2026 వరకు నిర్వహించనున్నారు. భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన నిమాస్ దేశంలోనే భూ, జల, వాయు రంగాల్లో అడ్వెంచర్ శిక్షణ అందించే ప్రముఖ సంస్థగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పర్వతారోహణ, ట్రెక్కింగ్, రివర్ రాఫ్టింగ్, పారా గ్లైడింగ్ వంటి సాహస క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ విభాగం సమర్థవంతమైన శిక్షణ, క్రమశిక్షణతో విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతుండగా, 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు అందిస్తున్న మార్గదర్శకత్వం వల్ల విద్యార్థులు విశిష్ట అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, " కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ విభాగం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, ధైర్యసాహసాలను పెంపొందిస్తూ ముందుకు తీసుకెళ్తోంది. డి. వెంకట రవీంద్ర సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం" అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్సీసీ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు రవీంద్రను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**అర్ధవీడు మండలం నాగులవరం గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం అయ్యి నివాసం కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా గ్రామ వైఎస్సార్సీపి నాయకులు అందరి సహకారంతో మూడు లక్షల రూపాయలు విరాళంగా సేకరించి ఈరోజు ఇంచార్జి శ్రీ కె.పి.నాగార్జున రెడ్డి సమక్షంలో బాధితులకు డబ్బు అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ విరాళాలు అందజేసిన దాతలందరికి అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేసారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దారపనేని





**పామూరు, మే 29, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి అంకురార్పణ, భజన కార్యక్రమం, గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం కళ్యాణ మహోత్సవంలో కళ్యాణ పీటల మీద బొడ్డు రవికుమార్ శ్రీమతి వాణి దంపతులు కళ్యాణాన్ని వేద పండితులు విరపు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. సీతారామ కళ్యాణ నిర్వహకులు దారపనేని ని దుశ్శాలతో ఘనంగా సత్కరించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో బొడ్డు పెద్దదానమయ్య, చెనికల పెదమాల కొండయ్య (పెద్దాయన) బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు రవి (బెంగళూరు) బొడ్డు చిన్నదానమయ్య, బొడ్డు తిరుపతిరావు, చెనికల వెంకటేశ్వరరావు (బచ్చ) నాగం నాగరాజు, మానం వెంగళరావు, మానం వెంగళరావు (రెడ్డి) మాధవ, తదితర జంగాలపల్లి గ్రామస్తులు పాల్గొని సీతారాములను దర్శించుకుని సీతారాముల కృపకు పాత్రులు అయినారు.

## గిట్టుబాటు ధర అడిగితే రైతు ప్రతినిధులపై కేసులు కడతారా!జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని శాంతియుత నిరసన తెలియజేసిన రైతులపై అక్రమ కేసులు కట్టి రైతులను నోటికొచ్చినట్టు మాట్లాడుతున్న కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ఆర్సీపి నాయకులు ప్రెస్ మీట్ లో కడిగివేశారు. స్థానిక వైఎస్ఆర్సీపి పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో పొగాకు రైతు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోల లక్ష్మి నరసింహ మాట్లాడుతూ పండించిన పంటకు మద్దతు రాక మాబాధ మేము చెప్పుకోవటానికి పొగాకు వేలం అధికారి దగ్గరకు పోతే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు మదమెక్కిందని ఏమిటని ప్రశ్నించారు.. ఇంట్లో పొగాకు అమ్ముడుపోక,పెట్టిన పెట్టుబడులు రాక అల్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మదమెక్కి రైతుల ఆందోళనను చెడగొట్టడానికి ఎవరు వచ్చారు నీకు స్పష్టంగా తెలుసునని మర్యాదగా, గౌరవంగా,పెద్దతరహాగా వ్యవహరించడం నేర్చుకోమని హితవు పలికారు.జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా మాట్లాడుతూ గిట్టుబాటు ధర కల్పించమని అడగటం తెలుగుదేశం పార్టీకి నేరంగా కనపడిందని తక్షణం రైతు ప్రతినిధులపై పెట్టిన అక్రమ కేసులనుఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వేలం అధికారిని ఉద్దేశించి ఎందుకు త్వరగా వేలం ఆపేశారని అడిగితే తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఎమ్మెల్యే అనుచరుడు రైతు ముసుగులో కార్యక్రమాన్ని డైవర్ట్ చేయాలని దురుద్దేశంతో వ్యవహరించాడు. తాటికొండ రమణయ్య తెలుగుదేశం పార్టీ నాయకుడు ద్వారా ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు రైతులను రెచ్చగొట్టి మద్దతు ధర ఆందోళన డైవర్ట్ చేయాలని ఉద్దేశం పూర్వకంగానే ఎమ్మెల్యే కుట్ర చేశాడు. బోర్డు వేలం అధికారితో మేము మాట్లాడుతుంటే తమ్ముడు మధ్యలో అనవసరంగా కల్పించుకొని మా ఆందోళనలో దూరిన రమణయ్య నా అనుమతి తీసుకుని బోర్డుకి రావాలని ముందుగా నాకు తెలియజేస్తే బోర్డును ఆపేది కదా అని రెచ్చగొట్టే విధంగా మాట్లాడాడు. నీవెవరని అక్కడున్న రైతులు,ఇన్చార్జి అడిగితే సమాధానం చెప్పలేక రైతులకు కొవ్వు ఎక్కింది, మదమెక్కిందని మాట్లాడుతున్నారు టిడిపి సోషల్ మీడియా జరిగిన సంఘటనను పక్క దారి పట్టించి ఫేక్ వార్తలు ప్రచారం చేసి రైతులను భయభ్రాంతులకు గురిచేయాలనే లక్ష్యంతో రైతు ప్రతివీధులైన గంగిరెడ్డి, రఫీ,బిల్లారమణయ్య, నగలనారయ్య లపై తప్పుడు కేసులు పెట్టించారు. రైతులకు అండగా పోయిన రైతు ప్రతినిధులు, వైఎస్ఆర్సీపి నాయకులను టార్గెట్ చేసి బిసి, ఎస్సి,ముస్లిం వర్గాలపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టించాడు. రైతుకు ఇప్పటికైనా మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుని రైతులు మధ్య రాజకీయం చేయకుండా రైతును రైతుగా చూడాలని విజ్ఞప్తి చేశారు. బోర్డులు ఆందోళన జరిగే సమయంలో పోలీసు వారి సమక్షంలోనే ఈ ఘటన జరిగితే దానిని వక్రీకరించి తప్పుడు కేసులు పెట్టి వైఎస్ఆర్సీపిని దెబ్బ కొట్టాలని ఆలోచించడం మీ అవివేకం అని మీరు ఎంతగా కేసులు పెడితే మా పార్టీ అంతగా బలపడుతుందని తెలిపారు.పట్టణ



అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ బిపొగాకు రైతులు కడుపు మండి శాంతియుత ఆందోళన చేస్తే వారికి మద్దతుగా నిలిచిన రైతు ప్రతినిధులపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని ఈ కేసులకి భయపడే వారు ఎవరు లేరని రైతులకు న్యాయం జరిగే వరకు చివరకంట వారి పక్షాన నిలబడి ఉంటామని వైఎస్ఆర్సీపి పొగాకు రైతులకు అండగా ఉంటుందని అన్నారు.రైతు ప్రతినిధి కట్టా హనుమంతరావు మాట్లాడుతూ పొగాకు రైతుకు ఇటువంటి దారుణ పరిస్థితి ఎప్పుడు రాలేదు ఇంత తక్కువ ధరకు పంట కొనుగోలు చేస్తున్నారు కూటమి ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వలన త్వరగా వేలం పాటను బోర్డు ముగించడం చేస్తున్నారు అని అన్నారు. దీనివలన చిన్న,సన్న కారు రైతులు బేళ్లను అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని పచ్చాకు,కూలీలు, డ్రైవర్లకు జీతాలు చెల్లించలేకపోవడం జరిగిందని అన్నారు. శాంతియుత రైతు ఆందోళనలోకి పనిగట్టుకుని వచ్చి తెలుగుదేశం పార్టీ నాయకుడు గొడవ చేయడం సరైనది కాదు మద్దతు ధర ఒక వైసీపీ రైతుకు మాత్రమే కాదని పొగాకు పంటను టిడిపి,బిజెపి,సిపిఐ,సిపిఎం అన్ని పార్టీల రైతులు పండించారని దీనికి గవర్నమెంట్ జవాబుదారితనంగా వ్యవహరించాలని అడుగుతుంటే రైతులను దూషిస్తూ మదమెక్కిందని సమాధానం చెప్పలేక మాట్లాడుతున్నారు. గతంలో పత్తి రైతు మద్దతు ధర లేక ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది ఇప్పుడు అదే పరిస్థితి పొగాకు రైతుకు దాపురించేటట్లు ఉందని హెచ్చరించారు.లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ధరలు లేక రైతు కూనారిల్లుతున్నాడని పొగాకు సాగు చేసి పంట పండించే రైతు పరిస్థితి దారుణంగా తయారైందని ఈ పరిస్థితికి కారణం మద్దతు ధర లేకపోవటమేనని తెలిపారు. మద్దతు ధర కల్పించమని వేలం అధికారులను మేము అడుగుతుంటే రైతులను అవహేళన చేసే విధంగా తెలుగుదేశం వారు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పంచాయతీరాజ్ నియోజకవర్గ అధ్యక్షులు గుప్తా గోపి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గతంలో పొగాకు పండించిన అనుభవంగానే రైతుల పరిస్థితులు అర్థం చేసుకొని వ్యవహరించకుండా కేసులను బనాయించటం దుర్మార్గమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వంకాయలు పాటి వెంకటేశ్వర్లు రైతు నాయకుడు మాట్లాడుతూ పొగాకు రైతు దెబ్బతింటే రైతుపై ఆధారపడి జీవించే బడుగు, బలహీన వర్గాలు, కూలీలు అందరూ నష్టపోతారని దీనిని సరి చేసే విధంగా అధికారులు,ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్ కందుకూరు మండల రైతు విభాగం అధ్యక్షులు రామాంజనేయులు, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, సీనియర్ నాయకులు సంఘా. ప్రసాదు గేరా. మనోహర్,బిల్లా.రమణయ్య,గణేశం గంగిరెడ్డి,వల్లూరి కోటేశ్వరరావు,షేక్ రహీమ్,ఉప్పుటూరి.నాగేశ్వరరావు, తలపనేని గోపి, కొత్త మహేషు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు రైల్వే స్టేషన్ గుర్తు తెలియని మృతదేహం కలకలం



**క్రైమ్ కౌంటర్ న్యూస్....**గురువారం ఉదయం గుంటూరు రైల్వే స్టేషన్ లోనీ 8వ నెంబర్ ప్లాట్ఫారం వద్ద గుర్తు తెలియని మృతదేహం ఉన్నది సుమారు 45-50 ఏళ్ల వయసు మృతున్ని వద్ద ట్రైమ్బ్వింగ్ గోల్డ్ కలర్ వాచ్ ఆకుపచ్చ, నలుపు డిజైన్ లుంగీ దొరికాయి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు మృతుని వివరాలు తెలిసినవారు ఈ నెంబర్ కి 92 47 5857 19 ఈ నెంబర్ ను సంప్రదించాలని పోలీసులు కోరారు ఈ ఈ ఘటనలో రైల్వే స్టేషన్ లో కలకలం రేగింది.....



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**ఈరోజు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పొదిలి పట్టణంలోని రథం రోడ్డు శ్రీ సాయి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న" ప్రజా సమస్యల పరిష్కార వేదిక(జూస్త్రతీం ) కార్యక్రమానికి అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా భారత ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు , పిలుపు మేరకు " ఇంధన పొదుపు "లో భాగంగా ఈరోజు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి , మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం విజయ సునీత , జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పులి శ్రీనివాసులు , జిల్లా డిఆర్ఓ ఎం. శివరాం రెడ్డి , ఇతర జిల్లా అధికారులు, నియోజకవర్గ అన్ని శాఖల అధికారులు తమ సొంత వాహనాలు వదిలి మార్కాపురం నుండి రెండు బస్సుల్లో పొదిలికి విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి అభినందనలు తెలియజేశారు....

# చంద్రబాబుతో రాజకీయాలకు విజన్



**క్రైం కౌంటర్ న్యూస్,మే 29:**'రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చింది మన ఎన్టీఆర్. ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ. రాజకీయాలకు విజన్ తోడు చేసింది చంద్రబాబు' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. మహానాడులో రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 1982లో రాజకీయ విప్లవంగా దేశస్థాయిలోనే ప్రకంపనలు సృష్టించిన పార్టీ టీడీపీ అని అన్నారు. 'గత 44 సంవత్సరాలుగా అనేక సంక్షోభాలు ఎదుర్కొని దేశ స్థాయిలో ప్రత్యేకమైన గుర్తింపు సాధించిన పార్టీ తెలుగుదేశం పార్టీనే. ఈ సారి రాజకీయ తీర్మానంలో మనం గుర్తించాల్సిన విషయాలు సంకల్పం, కర్తవ్యం. రాష్ట్రానికి సుస్థిరమైన పరిపాలన అందించాల్సిన బాధ్యత టీడీపీకి ఉంది. ఎన్టీఆర్ పార్టీని మొదలు పెట్టినప్పుడు సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అన్న సిద్ధాంతాన్ని చంద్రబాబు నిజం చేస్తున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనటువంటి విజన్ అనే పదాన్ని రాజకీయాలకు తోడు చేశారు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేస్తూ రెండు సంవత్సరాల్లోనే రూ.23 లక్షల కోట్లు మన రాష్ట్రానికి తీసుకొచ్చి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన వ్యక్తి లోకేశ్. ఎన్టీఆర్‌ది ఆత్మగౌరవం నినాదం అయితే చంద్రబాబు ఆత్మవిశ్వాసం పెంచారు. లోకేశ్ మనోధైర్యాన్ని పెంచుతున్నారు' అని అన్నారు.

తెలుగుజాతి గర్వపడే పార్టీ

'ఒక మహానుభావుడి రూపకల్పన, మరో విజనరీ నాయకుడి కార్యదక్షత, ఇంకో నాయకుడి భవిష్యత్తు ప్రణాళిక.. వీళ్ల ముగ్గురిని నడిపించి, నడిపిస్తూ పార్టీ కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ కార్యకర్తలు.. ఇవన్నీ కలిపి తెలుగుజాతి గర్వపడే పార్టీ తెలుగుదేశం' అని హోం మంత్రి అనిత అన్నారు. రాజకీయ తీర్మానంపై మాట్లాడుతూ.. ఎంతో మంది యువకుల గళంగా నిలబడిన లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'రానున్న 15 ఏళ్లు కాదు.. 20 ఏళ్లు ఇదే ప్రభుత్వం కొనసాగితే 2047 నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని, ఇది రాసిపెట్టుకోండి' అని చెప్పారు.

# చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల అవస్థలు

## ప్రజలను దోచుకుంటున్న శ్రీ బాలాజీ డీలక్స్ డార్మెటరీ యాజమాన్యం

## శ్రీ బాలాజీ డీలక్స్ డార్మిటరీలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు






**చీరాల మే 28 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న శ్రీ బాలాజీ డీలక్స్ డార్మిటరీలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు, వ్యాపారస్తులు, చేతివృత్తిదారులు రాత్రి సమయంలో విశ్రాంతి కోసం ఈ డార్మిటరీని ఆశ్రయిస్తున్నప్పటికీ, అక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.

డార్మిటరీలో ఒక్కో బెడ్‌కు రూ.250 వరకు వసూలు చేస్తున్నప్పటికీ, కరెంట్ లేకపోతే ఉక్కపోతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. దోమల బెడదతో రాత్రంతా నిద్ర పట్టక చాలామంది బయటకు వచ్చి కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.


"ఏసీ, నాన్ ఏసీ బెడ్లు, సౌకర్యవంతమైన వసతి" అంటూ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. కొంతమంది 10 నుంచి 15 రోజుల వరకు అక్కడే ఉండాల్సి వస్తుండగా, వారికి తగిన సౌకర్యాలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు వాష్‌రూమ్‌లలో కూడా సరిగా లేవని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బాత్రూమ్‌లలో శుభ్రత లేకపోవడం, సరైన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం, బకెట్లు, మగ్గులు వంటి అవసరమైన వస్తువులు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఒక్కసారైనా బాత్రూమ్‌లను శుభ్రపరిచిన పరిస్థితి కనిపించడం లేదని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇంత జరుగుతున్నప్పటికీ లాడ్జింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకులు బాత్రూమ్‌ల పరిశుభ్రతపై దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని ప్రయాణికులు మండిపడుతున్నారు.

అంత పెద్ద ఆర్టీసీ బస్టాండ్‌కు జనరేటర్ సౌకర్యం కూడా లేకపోవడం ఆశ్చర్యకరమని స్థానికులు విమర్శిస్తున్నారు. బస్టాండ్‌లో బస్సులు ఆగే ప్రదేశాల్లో కూడా సరైన లైటింగ్ లేక రాత్రి సమయంలో చీకటి వాతావరణం నెలకొంటోందని అంటున్నారు. ఎండాకాలంలో ఉక్కపోతతో పాటు విద్యుత్ అంతరాయాలు ప్రజలకు మరింత ఇబ్బందికరంగా మారాయని తెలిపారు.

ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సరైన స్పందన లేకపోగా ప్రతి సారి ఏదో ఒక కారణం చెబుతూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు స్పందించి చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, డార్మిటరీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సమన్వయంతో ముందుకెళ్లాలి :పల్నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సిన్హా.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై కలెక్టరేట్‌లో కీలక సమీక్ష



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి :జి.ఎం.కె)-** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు,రాజకీయ పార్టీలు,ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ సంజనా సిన్హా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన ఆధార పత్రం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఇంటింటా సర్వే సమయంలో అధికారులు సేకరించే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా సహకరించాలని కోరారు.ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తమ పేర్లను తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాలలు, విద్యాసంస్థలు,గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణలో ప్రజలకు సౌకర్యం కలిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాలకు సులభంగా చేరుకునే విధంగా ప్రాంతాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దివ్యాంగులు,వృద్ధులు,మహిళలకు ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.ఓటరు జాబితాలో తప్పుడు వివరాలు నమోదైతే ఎన్నికల సమయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అందుకే ప్రతి దశను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని అన్నారు.బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వివరాలను ఖచ్చితంగా ధృవీకరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎక్కడైనా లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం పెంచే దిశగా ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ కీలకంగా నిలుస్తుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అవసరమైన సిబ్బంది, సాంకేతిక వనరులు, ఫారాలు,ప్రచార సామగ్రి తదితర ఏర్పాట్లను ఇప్పటికే సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రాముఖ్యత వివరించనున్నట్లు తెలిపారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించగా అధికారులు వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా అమలు చేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో డిఆర్ఓ నారదముని,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్: మంత్రి సుభాశ్

**క్రైం కౌంటర్ న్యూస్,మే 29:**వైసీపీ అధినేత జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ లాంటివాడని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శించారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం కోలంకలో గురువారం జరిగిన మహానాడు కార్యక్రమంలో అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్‌తో కలసి ఆయన మాట్లాడారు. కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని, జె బ్రాండ్ పేరుతో నకిలీ మద్యం, గంజాయి, అక్రమ మైనింగ్‌లను పెంచి పోషించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంటే కన్న తల్లి, చెల్లిని బయటకు గెంటేసిన ఘనుడు జగన్ అన్నారు. టీడీపీకి, వైసీపీకి నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 164 సీట్లతో చరిత్ర తిరగరాస్తే 151 నుంచి 11సీట్లకు పడిపోయి జగన్ రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఒకే ఒక్క సీటుకు పరిమితమవుతుందని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం చేయడం చరిత్రాత్మక నిర్ణయమని ఎంపీ కొనియాడారు.

# డీఎస్సీలో భారీ అవినీతి జరిగిందంటూ వైఎస్సార్సీపీ ఆరోపణలు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి :జి.ఎం.కె.)–** కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా అవకతవకలు, అక్రమాలు,అవినీతి ఆరోపణలతో మసకబారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.మెగా డీఎస్సీ వ్యవహారంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గుజర్లపూడి ఆకాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి కాదు..సకల శాఖల మంత్రి అయ్యారు అని విమర్శించారు. ఆయన సొంత శాఖ అయిన విద్యాశాఖనే పూర్తిగా బ్రష్టుపట్టించారు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.మెగా డీఎస్సీ నియామకాల్లో పారదర్శకత పూర్తిగా లోపించిందని, అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.పేపర్ లీకేజీ జరిగిందనే ఆరోపణలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కంప్యూటర్ సెక్షన్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న వ్యక్తికి డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ రావడం వెనుక ఉన్న అసలు కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు సంధించారు.

స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల్లో లక్షల రూపాయల లావాదేవీలు జరిగాయనే ఆరోపణలు విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.అర్హతలు లేని వారికి కూడా ఉద్యోగాలు కట్టబెట్టేందుకు భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు.విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన "నాడు-నేడు" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని తెలిపారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.నరసరావుపేట మున్సిపల్ హైస్కూల్‌లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని మండిపడ్డారు.ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కళాశాలల యాజమాన్యం హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రకటించిన రూ.1600 కోట్ల నిధులను ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని,విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు.టీడీపీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్సీపీ నేతలు విమర్శించారు.ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొందని రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ :అవుకు** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఇన్‌చార్జి ఓ జాతీయ అధ్యక్షులు శ్రీ మున్నంగి నాగరాజు గారి సూచనలతో ఈ రోజు అవుకు మండలంలోని సంగపట్నం గ్రామంలో "గోటు విలేజ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఎం.ఎస్.పీ గౌరవాధ్యక్షులు కే. పెద్ద మద్దిలేటి మాదిగ గారి మరియు వీ౼ూ మండల అధ్యక్షుడు మిద్దె బాలు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎం.ఎస్.పీ మండల అధ్యక్షుడు యస్. మద్దిలేటి మాదిగ గారు మాట్లాడుతూ 'ఎస్సీ వర్గీకరణ ఫలాలు నిజంగా మాదిగలకు అందాలంటే విద్య ఒక్కటే ప్రధాన ఆయుధం, బలమైన ఆధారం. మాదిగ పల్లెలోని ప్రతి బిడ్డ ఐదు సంవత్సరాలు నిండగానే పాఠశాలలో చేరాలి" అని పిలుపునిచ్చారు.

అలాగే 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్, అగ్రికల్చర్, హార్టికల్చర్ వంటి డిప్లొమా కోర్సుల్లో చేరి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్‌లో ఏ౼ూజ, దీఇూజ, ఎజుజ వంటి గ్రూపులను ఎంచుకొని ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని, మన పిల్లల చదువు ఇంటర్మీడియట్‌తో ఆగిపోకుండా డిగ్రీలు, పీజీలు, ఎంఫిల్, పీహెచ్‌డీలు వరకు కొనసాగించాలని ప్రేరణనిచ్చారు.వివిధ రకాల ఎంట్రన్స్ పరీక్షల్లో కష్టపడి చదివి తమ ప్రతిభను చాటాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువత, సంగపట్నం గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ముఖ్యంగా మెట్టుపల్లె గ్రామ ప్రెసిడెంట్ వీ౼ూ కొమ్ము బాల ఒబులేసు మాదిగ, ఉపాధ్యక్షులు ౼ూ. రమేష్ మాదిగ, కార్యదర్శి౼ూ. పాప రాయుడు మాదిగ, ప్రచార కార్యదర్శి కే. దేవుడు మాదిగ, కార్యవర్గ సభ్యుడు జంగం బుజ్జి మాదిగ, తదితరులు హాజరయ్యారు.

విద్యే మాదిగ సమాజ అభివృద్ధికి మార్గం

చదువుతోనే సామాజిక న్యాయం సాధ్యం

# పార్టీలోనైనా, ప్రభుత్వంలోనైనా ముందుంటాం

**క్రైం కౌంటర్ న్యూస్,మే 29:**పార్టీలోనైనా..ప్రభుత్వంలోనైనా సంస్కరణలు తీసుకురావడంలో ముందుంటామని జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేశ్ అన్నారు. టీడీపీ మహానాడు రెండో రోజైన గురువారం ఆయన మీడియా ప్రతినిధులు, జెన్ జీ యువతతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు. పార్లమెంటు చట్టంతో సంబంధం లేకుండా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది తమ పార్టీ నిర్ణయమని స్పష్టం చేశారు. తాను చేసిన ఈ ప్రతిపాదనపై పార్టీలో మరింత చర్చ చేసి 2029 ఎన్నికలనాటికి తప్పకుండా అమల్లోకి తెస్తామన్నారు. దీనికి అనుగుణంగా నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని తెలిపారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లపై వేరే పార్టీల నిర్ణయాలపై తాను మాట్లాడనని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాల్సిందేనని, జెన్‌జీ ఏం ఆశిస్తుందో.. వారి ఆశయాలు ఏమిటో దానికి అనుగుణంగా అడుగులు వేయాలని, లేకుంటే పార్టీ మారుతున్న తరానికి చేరువ కాలేదని స్పష్టం చేశారు. టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉందని తెలిపారు. జగన్ లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని, ప్రజాస్వామ్యంపై తమకు నమ్మకం ఉందన్నారు. ఏ ఎన్నికల్లోనైనా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జగన్ స్థానిక ఎన్నికల్లో ఎలా వ్యవహరించారు.. నామినేషన్ల పేపర్లు ఎలా లాక్కున్నారనేది చూశామని, అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోనని ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అప్పుడు ఆయన అలా చేశాడు కాబట్టే ఇప్పుడు భయపడుతున్నారన్నారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలల తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్, ఆయన పార్టీ నేతలు అప్పట్లోనే డీఎస్సీ పరీక్షలను ఆపించేయాలన్న లక్ష్యంతో కోర్టుల్లో ఎన్నో కేసులు వేయించారని, కోర్టు అన్ని పిటిషన్లను కొట్టేసిందని, ఒక్క చిన్న అంశంలో కూడా తమను తప్పుపట్టలేదన్నారు. డీఎస్సీలో అక్రమాలను నిరూపించేందుకు జగన్ తమతో చర్చకు రావచ్చని అన్నారు. ఆయనకు దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించాలన్నారు. డీఎస్సీలో ఎంపికైన ఒక్క టీచరైనా నాకుగానీ, ఒక్క అధికారికిగానీ ఒక్క రూపాయి ఇచ్చినట్టు నిరూపించే దమ్ము లెవన్ టీం కెప్టెన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. డీఎస్సీలో ఒక్క టీచర్‌నైనా నిబంధనలకు విరుద్ధంగా నియమించామని తీసుకొచ్చి చూపే ధైర్యం గొడ్డలి పార్టీ నేతకు ఉందా? అని ప్రశ్నించారు. జగన్ ఆయన కుటుంబ చరిత్రను ఆయనే తవ్వి తీసుకున్నారన్నారు. తాతయ్య రాజారెడ్డి చేసిన అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంత మం దిని హత్య చేశారనేది జనానికి తెలియజేసిన ఘనత జగన్‌దేనన్నారు. జగన్‌లా తమ దగ్గర గొడ్డళ్లు ఉండవని, పెట్టుబడులు ఎలా తీసుకురావాలన్న ఆలోచనలు మాత్రమే ఉంటాయని లోకేశ్ స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. జెన్ జీ యువత అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానాలు ఇచ్చారు. "రాష్ట్రానికి ఏఐ, క్వాంటం టెక్నాలజీలు వస్తున్నాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కరిక్యులమ్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం కోసం ప్రభుత్వం క్లస్టర్ బేస్డ్ విధానంతో ముందుకు వెళ్తోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 కస్టర్లను గుర్తించాం. రాష్ట్రానికి ఇప్పటి వరకు రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం" అని స్పష్టం చేశారు. డీఎస్సీ ప్రక్రియను 150 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేశామని తెలిపారు. "సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్‌ను ఎక్కువగా వ్యాప్తి చేస్తున్నారు. ఈ విషయంలో యువత అప్రమత్తంగా ఉంటూ క్రాస్ వెరిఫికేషన్ చేసుకోవాలి. యువతకు ఉద్యోగాల కల్పనే ఏకైక లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తోంది. కొంతమంది విద్యార్థులు పరీక్షల్లో తప్పితే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అది సరికాదు. ఒక్క పరీక్ష మీ జీవితాన్ని నిర్ణయించలేదనే విషయాన్ని గ్రహించాలి." అని హితవు పలికారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచీ మొదలవ్వాలని లోకేశ్ అన్నారు. అమ్మ భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి ఈ విషయంలో స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు.



లోకేశ్‌కు ప్రశ్నలు వేసినవారిలో కేఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ నాలుగో యేడాది చదువుతున్న గుంటూరుకు చెందిన వేమూరి సాత్విక్, విజయవాడ ఎస్ఆర్ఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన చరణ్ యాదవ్, కేఎల్‌యూలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన విజయవాడకు చెందిన సత్యసాయి పవన్ కుమార్, అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ బయోలజీలో మూడో సంవత్సరం చదువుతున్న ఖ్యాతివర్ధిని తదితరులు ఉన్నారు.'మహానాడు' సభలో 'నా దేశం-నా బాధ్యత' తీర్మానాన్ని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రవేశపెట్టారు. ప్రధాని మోదీ నినాదం 'నా దేశం-నా బాధ్యత' స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. 'నా గ్రామం నా బాధ్యత-నా రాష్ట్రం నా బాధ్యత-నా దేశం నా బాధ్యత' అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు న్యాయం, ధర్మం కోసం పోరాటం చేశామని, ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి టీడీపీ కార్యకర్త భాగస్వామి కావాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆవేశం, అధికారంలో ఉన్నప్పుడు ఆలోచన అవసరమన్నారు. టీడీపీపై నమ్మకంతో ప్రజలు రాష్ట్ర భవిష్యత్తును మన చేతుల్లో పెట్టారని, నాయకులు, కార్యకర్తలు ప్రజలతో వినయంగా ఉంటూ ప్రభుత్వంపై విశ్వాసం పెంచాలని కోరారు.

టీడీపీ మహానాడు సభలో 'రాష్ట్రానికి కేంద్ర సాయం' అంశంపై తీర్మానాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రవేశపెట్టారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం తప్పనిసరని అన్నారు. ఈ వాస్తవం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడేలా వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా కేంద్రం నుంచి నిధులు సాధించుకుంటూ, ప్రతి రూపాయిని సద్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 'రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయించగా.. ఇప్పటికే రూ.7,100 కోట్ల నిధులు విడుదలయ్యాయి. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా నిలిచిన ఏకైక నాయకుడిగా జగన్ నిలిచిపోయారు. ఇక చరిత్రలో ఎవరూ కదిలించలేని విధంగా పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత కల్పించింది. జీవనాడి పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టును పూర్తిచేసుకుంటున్నాం. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కూడా జగన్ ప్రభుత్వ హయాంలో తీవ్ర నష్టాల్లో కూరుకుపోయి మూతబడే పరిస్థితికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉక్కు సంకల్పంతో పోరాడి కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ తీసుకువచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలుచేసే కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమైంది. ఐదేళ్లపాటు అసమర్థ పరిపాలనతో రాష్ట్రాన్ని అధోగతికి చేర్చిన వ్యక్తి జగన్. ఈ రెండేళ్లలోనే రూ.20 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకువచ్చాం. భోగాపురం ఎయిర్ పోర్టును పూర్తిచేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదే. ప్రపంచ దిగ్గజ పారిశ్రామిక సంస్థలను ఏపీకి తీసుకురావడంతో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. ఇలా అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విశేష సహకారానికి కృతజ్ఞతలు' అని పెమ్మసాని అన్నారు.

# వరుసగా పెరుగుతున్న ఇంధన ధరలు

## రోజూ 7.60లక్షల లీటర్ల డీజిల్ వాడకం

## వరుస పెంపుతో రూ.8 పెరిగిన ధర

## రోజుకు రూ.60లక్షల అదనపు భారం



**క్రైం కౌంటర్ న్యూస్,మే 29:**పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా వరుసగా పెరుగుతున్న ఇంధన ధరలు రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)పై పిడుగులా పడుతున్నాయి. ఇంధన కంపెనీలు వారం రోజుల్లోనే నాలుగు సార్లు పెంచిన పెట్రో ధరల ప్రభావం వలన, మన ఆర్టీసీపై కోట్ల రూపాయల అదనపు భారం పడుతోంది. ప్రతి రోజూ సగటున 38 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులు.. సరాసరి ఐదు కిలోమీటర్ల దూరం ప్రయాణించాలంటే లీటరు డీజిల్ తాగేస్తున్నాయి. ఆ లెక్కన ఏపీఎ?సఆర్టీసీ ప్రతి రోజూ 7.60 లక్షల లీటర్ల డీజిల్ వాడుతోంది. వారం క్రితం వరకూ ఆర్టీసీకి సబ్సిడీ ప్రాతిపదికన విక్రయించే డీజిల్ లీటరు ధర రూ.87.72గా ఉండేది. ధరలు పెంచడంతో మే 25 నాటికి ఇది ఏకంగా రూ.95.61కు ఎగబాకింది. దీంతో ఆర్టీసీపై ప్రతి లీటరుకు రూ.7.89 అదనపు భారం పడుతోంది. ఈ లెక్కన ప్రతి రోజూ 7.60 లీటర్ల వినియోగానికి రూ.60 లక్షలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

ధరలు మరింత పెరిగితే..!

కాలం చెల్లిన బస్సులు, భారీగా పెరిగిన ప్రయాణికులతో సరైన సేవలందించలేక ఆర్టీసీ ఇప్పటికే ఆపసోపాలు పడుతోంది. ఇప్పటికి పెరిగిన ధరల వరకు చూస్తే, ఆర్టీసీపై నెలకు రూ.18 కోట్ల అదనపు భారం పడుతుంది. అయితే తమకు వస్తున్న నష్టాలను పూడ్చుకునేందుకు ఆయిల్ కంపెనీలు ఇంధన ధరలను రానున్న రోజుల్లోనూ మరింత పెంచుకుంటూ పోతే.. పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదని అధికారులు అంటున్నారు. డీజిల్ ధరలు ఇదే వేగంతో లీటరుకు రూ.10 పైన పెరిగితే ఆర్టీసీ చార్జీలు పెంచక తప్పదని ఓ అధికారి అన్నారు.

ఓవర్ లోడ్‌తో బస్సులు నడపలేం..

ఆర్టీసీలో సొంత బస్సులతో పాటు అద్దె బస్సులు సుమారు 2700 ఉన్నాయి. వాటికి ఐదు కి.మీ. ప్రయాణానికి ఒక లీటరు డీజిల్‌ను ఆర్టీసీ ఇస్తోంది. వేసవి సెలవులు, స్త్రీశక్తి ఉచిత ప్రయాణంతో బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగింది. బస్సులను ఓవర్ లోడ్‌తో తిప్పాల్సి వస్తోందని, లీటర్ డీజిల్ మైలేజ్ 5 కి.మీ. రావడం లేదని అద్దె బస్సుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 100 లీటర్ల డీజిల్‌తో ఎంత దూరం తిప్పామో.. ఇప్పుడు అంతే దూరానికి 130 లీటర్లు పోయించాల్సి వస్తోందంటున్నారు. అద్దెలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కాదంటే సర్వీసులు ఆపేస్తామని చెబుతున్నారు.

## సినిమా



# చివరి రోజుల్లో ఒంటరిగా నరకం చూసిన నిర్మలమ్మ

తెలుగు సినిమా రంగంలో బామ్మ పాత్రలకు చిరునామాగా నిలిచారు నిర్మలమ్మ, ఒక అద్భుతమైన నటీమణి. ఆమె సుదీర్ఘ సినీ ప్రస్థానంలో తరతరాల అగ్రనటులైన ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబు, కృష్ణ వంటి వారి నుండి చిరంజీవి, బాలకృష్ణ వరకు, చివరికి రజినీకాంత్, కమల్ హాసన్ వంటి ఇతర భాషా చిత్రాలలోనూ అమ్మ, అత్త, బామ్మ పాత్రలలో నటించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. బామ్మ పాత్ర అనగానే ప్రతి దర్శకుడు, నిర్మాతకు వెంటనే గుర్తుకు వచ్చే పేరు నిర్మలమ్మదే. ఆమె సినీ ప్రస్థానంలో కులగోత్రాలు చిత్రం ఒక మైలురాయి. ఈ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు తల్లిగా నటించి, కులం కాని అమ్మాయిని పెళ్లి చేసుకున్న కొడుకును ఇంట్లోకి రానివ్వని భర్త (గుమ్మడి) కారణంగా నలిగిపోయే తల్లి పాత్రలో ఆమె చూపిన అభినయం ప్రేక్షకుల హృదయాలను కలచివేసింది. అలాగే, గ్యాంగ్ లీడర్లో చిరంజీవి బామ్మగా, చిన్నరాయుడులో వెంకటేష్ బామ్మగా ఆమె నటన తెలుగు సినిమా చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.తమిళ నటి మనోరమ తరహా పాత్రలు తెలుగులో ఆమెకు ప్రత్యేక గుర్తింపుని తెచ్చిపెట్టాయి. నిర్మలమ్మ 1927లో కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో గంగమ్మ, కోటయ్య గంగమ్మ దంపతులకు తొమ్మిదో సంతానంగా జన్మించారు. ఆమె పెదనాన్న రంగస్థల నటులు కావడం వల్ల చిన్నతనం నుండే నాటకాలపై అపారమైన ఆసక్తి పెంచుకున్నారు. పాఠశాల విద్యను పదో తరగతి వరకు కొనసాగిస్తూనే, నాటకాలకు అవసరమైన వాచకం, భావం కోసం రామాయణ మహాభారతాలను ఆపోసన పట్టారు. ఆనాటి బందరు నాటకాలకు పెద్ద పేరు పొందిన ప్రాంతం కావడంతో, ఆమెకు రంగస్థల అనుభవం లభించింది.ఆమె జీవితంలో అనేక ఒడిదుడుకులు, కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, తన కళ పట్ల అంకితభావంతో ముందుకు సాగారు. పిల్లలు లేకపోవడంతో ఓ కూతురిని దత్తత తీసుకొని పెంచి పెళ్లి చేశారు నిర్మలమ్మ. చివరి రోజులో అనారోగ్యంతో బాధపడ్డారు నిర్మలమ్మ. అయితే నిర్మలమ్మకు హైదరాబాద్ లో ఒక ఇల్లు, చెన్నైలో ఒక ఇల్లు ఉంది.. అయితే చెన్నైలో ఉన్న ఇంట్లో కూతరు ఉండేది. కాగా చివరి రోజుల్లో నిర్మలమ్మ దగ్గర ఇద్దరు పనివాళ్లను ఉంచి కూతురు(దత్తపుత్రిక) భర్తతో కలిసి చెన్నైలో ఉండేది. కూతురు ఉన్నా లేనట్టే అనాథలా ఆఖరి జీవితం గడిపారు. చివరి రోజుల్లో లేచి నడవలేని స్థితిలో ఉండేవారు నిర్మలమ్మ. ఎవ్వరూ పట్టించుకోక చాలా ఇబ్బందిపడ్డారట నిర్మలమ్మ. ఒక రోజు నిర్మలమ్మను చూడటానికి రమా ప్రభ ఇంటికి వెళ్ళినప్పుడు ఆమె పరిస్థితి చూసి కన్నీళ్లుపెట్టుకున్నారట.. రమా ప్రభానే నిర్మలమ్మ ఇంటిని శుభ్రం చేసి ఆమెకు వండిపెట్టిందట. చివరికి ఒంటిగా ఉంటూ.. లేవలేని స్థితిలో 2009లో దీన స్థితిలో నిర్మలమ్మ మరణించారు.



# తెల్ల జామ, ఎర్ర జామ.. హెల్త్‌కి ఏది బెస్ట్?

మధుమేహంతో బాధపడేవారు ఎర్ర జామ తినాలా? లేదా రోగ నిరోధక శక్తి కోసం తెల్ల జామ తీసుకోవాలా? ఇటువంటి సందేహాలు చాలామందికి ఉంటాయి. ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఆదర్శ గౌడ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ రెండు రకాల జామకాయలు మన శరీర అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయి. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు ఎలా మేలు చేస్తుంది? తెల్ల జామ మహిళల ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? ఈ రెండు రకాల జామకాయల మధ్య ఉన్న పోలికలు, భేదాలేంటో తెలుసుకుందాం..తెల్ల జామ: రోగ నిరోధక శక్తికి రారాజు

జామకాయ ఏ రంగులో ఉన్నా దానిలోని పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అయితే, మీరు తీసుకునే జామకాయ రకం మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. తెల్ల జామకాయలు ఎంతో రుచిగా, తీయగా ఉంటాయి. వీటిలో స్టార్చ్, గింజలు మరియు చక్కెర శాతం ఎక్కువే. ఇందులో ఉండే విటమిన్ సీ రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో అత్యుత్తమంగా పనిచేస్తుంది.

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో తెల్ల జామ సహాయపడుతుంది. ఇది చర్మ కణాలకు హైడ్రేషన్‌ని అందించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో తోడ్పడతాయి.ఎర్ర జామ: షుగర్ పేషెంట్లకు వరం





ఎర్ర జామకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, చక్కెర మరియు స్టార్చ్ తక్కువగా ఉంటాయి. ఇందులోని ఎరుపు రంగుకు కారణం 'లైకోపీన్' అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఎర్ర జామ చాలా మంచిది. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు రక్షణగా నిలుస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విటమిన్ ఏ మరియు ఒమేగా-3, 6 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జామకాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతుంటే, జామ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే, ఏదైనా శస్త్రచికిత్స జరిగిన తర్వాత వెంటనే జామ పండ్లు తినకూడదు, ఎందుకంటే ఇది రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది మరియు గాయం మానడం ఆలస్యం కావచ్చు. ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తెల్ల జామ లేదా ఎర్ర జామను ఎంచుకోండి. తెల్ల జామ రోగ నిరోధక శక్తికి బెస్ట్ అయితే, ఎర్ర జామ డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సహజ సిద్ధమైన ఈ జామ పండ్లతో మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి!

# డిన్నర్ చేసిన తర్వాత పండ్లు తింటున్నారా?

పండ్లు ఆరోగ్యానికి వరప్రసాదాలు అనడంలో సందేహం లేదు. కానీ, వాటిని తినే 'సమయం' కూడా మన జీర్ణశక్తిని ప్రభావితం చేస్తుంది. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎందుకు వస్తాయి? అసలు పండ్లు జీర్ణం కావడానికి ఎంత సమయం పడుతుంది? ఆరోగ్య నిపుణుల సలహాల ప్రకారం, మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పండ్లను ఎప్పుడు తీసుకోవాలి?సాధారణంగా పండ్లు మన శరీరంలో 20 నుంచి 40 నిమిషాల వ్యవధిలోనే జీర్ణం కావాలి. కానీ, మనం కడుపునిండా భోజనం చేసిన తర్వాత పండ్లను తింటే, అప్పటికే కడుపులో ఉన్న కొవ్వులు, కార్బోహైడ్రేట్లను అరిగించే పనిలో జీర్ణవ్యవస్థ బిజీగా ఉంటుంది. దీనివల్ల పండ్లు జీర్ణాశయంలోనే ఎక్కువ సేపు నిలిచిపోతాయి. ఈ జాప్యం వల్ల పండ్లలోని సహజ చక్కెరలు పులిసిపోయి, కడుపు ఉబ్బరం, గ్యాస్, అధిక తేన్పులు వంటి అసౌకర్యాలకు దారితీస్తాయి.

ఏ పండ్లు తినాలి?

ముఖ్యంగా ఆపిల్స్, మామిడి పండ్లు, పుచ్చకాయల వంటి వాటిలో 'ఫ్రక్టోజ్' అనే సహజ చక్కెర ఎక్కువగా ఉంటుంది. మీ జీర్ణవ్యవస్థ ఈ చక్కెరను సరిగ్గా గ్రహించలేకపోతే, అది పేగుల్లోనే ఉండిపోయి పులిసిపోతుంది. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ లేదా సున్నితమైన జీర్ణవ్యవస్థ కలిగిన వారు రాత్రి వేళ పండ్లకు దూరంగా ఉండటమే మంచిది.

సరైన సమయం..

జీర్ణక్రియ సజావుగా సాగాలంటే భోజనంతో కలిపి పండ్లను తీసుకోవడం మానేయాలి. భోజనానికి ఒక గంట ముందు పండ్లు తింటే, అవి అప్పటికే జీర్ణమై శరీరానికి పూర్తి




పోషకాలను అందిస్తాయి.

సాయంత్రం వేళల్లో చిరుతిళ్లు తినే బదులు పండ్లను తీసుకుంటే అద్భుతంగా ఉంటుంది. ప్రతి ఒక్కరి జీర్ణశక్తి భిన్నంగా ఉంటుంది. కాబట్టి, మీ శరీరానికి ఏ సమయం సెట్ అవుతుందో గమనించుకుని పండ్ల సమయాన్ని నిర్ణయించుకోండి.

పండ్లు తినడం ఆరోగ్యమే, కానీ వాటిని తినే పద్ధతిని మార్చుకుంటేనే ఆ ఆరోగ్యం సంపూర్ణంగా అందుతుంది. భోజనం తర్వాత పండ్లను తినే అలవాటు ఉంటే, దానిని మానుకుని, విడిగా తీసుకుని చూడండి.. మీ జీర్ణవ్యవస్థలో వచ్చే మార్పును మీరే గమనిస్తారు!

# గుజరాత్ వర్సెస్ రాజస్థాన్ మ్యాచ్ రిజల్ట్ డిసైడ్ చేసేది ఆ 5 ఓవర్లే..!




ఐపీఎల్ తుది పోరుకు సమయం ఆసన్నమవుతోంది. ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లగా, ఇప్పుడు రెండో ఫైనలిస్ట్ ఎవరో తేల్చుకునేందుకు ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. ఎలిమినేటర్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘనవిజయంతో ఊపుమీదున్న రాజస్థాన్‌కు, క్వాలిఫయర్-1 లో ఎదురైన పరాభవాన్ని మర్చిపోయి పుంజుకోవాలని చూస్తున్న గుజరాత్‌కు మధ్య ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది.రాజస్థాన్ రాయల్స్ 'రాయల్' జోరు.. ఎలిమినేటర్ విజయం ఇచ్చిన ఊపు..! ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సాధించిన అద్భుత విజయం రాజస్థాన్ రాయల్స్ శిబిరంలో కొండంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ "డూ ఆర్ డై" (గెలిస్తేనే ముందడుగు) పోరుకు సంజూ శాంసన్ సేన సర్వసన్నద్ధమైంది. ముఖ్యంగా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అత్యంత పటిష్టంగా కనిపిస్తున్న రాజస్థాన్, ఈ మ్యాచ్‌లో గెలిచి ఎలాగైనా ఫైనల్లో ఆర్సీబీతో తలపడాలని పట్టుదలతో ఉంది.

వయసు 15 ఏళ్లే.. కానీ విధ్వంసం ప్రపంచస్థాయి! వైభవ్ సూర్యవంశీ సంచలనం..

రాజస్థాన్ జట్టుకు ఇప్పుడు అతిపెద్ద బలం వారి 15 ఏళ్ల యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. నిన్న సన్‌రైజర్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఈ కుర్రాడు సృష్టించిన శివతాండవం అంతా ఇంతా కాదు. కేవలం 29 బంతుల్లోనే 12 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 97 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ కారణంగానే రాజస్థాన్ భారీ స్కోరు సాధించి, హైదరాబాద్‌ను 40 పరుగుల తేడాతో ఓడించగలిగింది. గుజరాత్ బౌలర్లకు కూడా ఈ కుర్రాడిని అడ్డుకోవడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారింది.ఒత్తిడిలో గుజరాత్ టైటాన్స్.. గిల్ సేన వ్యూహాలు పారుతాయా?

మరోవైపు, లీగ్ దశలో అద్భుతంగా రాణించిన గుజరాత్ టైటాన్స్ జట్టు మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో 92 పరుగుల భారీ తేడాతో ఘోర పరాభవాన్ని చవిచూసింది. 255 పరుగుల భారీ లక్ష్య చేధనలో రాహుల్ తెవాటియా (68 పరుగులు) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ఫైనల్‌కు వెళ్లడానికి లీగ్ టేబుల్ పొజిషన్ వల్ల గుజరాత్‌కు మరో అవకాశం లభించినప్పటికీ, జట్టు ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిలో ఉంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ జట్టు రాజస్థాన్ రాయల్స్ విజయ పరంపరకు అడ్డుకట్ట వేయాలని సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది.

ముల్లాన్‌పూర్ పిచ్ ఎవరికి అనుకూలం? రాజస్థాన్‌కే అడ్వాంటేజ్!

న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ (ముల్లాన్‌పూర్ స్టేడియం) వేదికగా ఈ రెండో క్వాలిఫయర్ మ్యాచ్ జరగనుంది. ఇక్కడే రాజస్థాన్ రాయల్స్ తమ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడి విజయం సాధించడంతో, ఈ పిచ్, అక్కడి వాతావరణ పరిస్థితులపై ప్రత్యర్థి గుజరాత్ కంటే రాజస్థాన్‌కే ఎక్కువ అవగాహన ఉంది. ఈ హోమ్ కండిషన్ లాంటి వాతావరణం రాజస్థాన్‌కు బాగా కలిసివచ్చే అంశం. అటు బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్, నాండ్రే బర్గర్ కూడా అద్భుతమైన ఫామ్‌లో ఉండటం రాజస్థాన్ బలాన్ని రెట్టింపు చేస్తోంది.

తొలి ఐదు ఓవర్లలోనే మ్యాచ్ భవితవ్యం!

ఈ ఉత్కంఠభరిత మ్యాచ్ ఫలితం దాదాపు మొదటి ఐదు ఓవర్లలోనే తేలిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 | సంచిక : 182 | శుక్రవారం 29- 05 - 2026 | పేజీలు : 4 | వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349


## జర్నలిస్టులకు అల్తాఫ్ బాబా ఘన సన్మానం

### విలేఖరులతో 'బక్రీద్'అనంతరం కొండపల్లి దర్గాలో ప్రత్యేక సమావేశం



**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటి,మే 29(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** బక్రీద్ పండుగ ముగిసిన అనంతరం మత సామరస్యాన్ని చాటుతూ సయ్యద్ షాబుఖారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా వినూత్న కార్యక్రమం చేపట్టారు.కొండపల్లి దర్గా వద్ద అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇస్లాం సంప్రదాయం ప్రకారం జర్నలిస్టులకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు. సమాజ నిర్మాణంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు పోషిస్తున్న కీలక పాత్రను అల్తాఫ్ బాబా ప్రత్యేకంగా కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుంచే జర్నలిస్టుల సేవలు అభినందనీయమని ఆయన అన్నారు.అనంతరం జర్నలిస్టులందరికీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.మతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలన్న సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు,దర్గా కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పలుగు పారపట్టి.. జలధారకు ఊతమిచ్చిన కలెక్టర్ లక్ష్మీశ

### ఉపాధి శ్రామికులతో కలిసి చెరువు పనుల్లో పాల్గొన్న కలెక్టర్

### రూ.87 కోట్లతో 1,300 జలధార పనులు.. 445 చెరువుల అభివృద్ధికి కార్యాచరణ





**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 29(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** జలధార–జలహారతి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు జోడిచింతల చెరువులో జరుగుతున్న పనులను శుక్రవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి చెరువు పనుల్లో పాల్గొని ఉపాధి హామీ శ్రామికులను ప్రోత్సహించారు. అనంతరం శ్రామికులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 445 చెరువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, రూ.87 కోట్లతో 1,300 పనులు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. చెరువుల పూడిక తొలగింపు, ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణ, గట్ల నిర్మాణం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జలధార కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు వ్యవసాయం, తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఎఫ్‌వో జి.సతీష్, ఎంపీడీవో శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్‌తో తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని టీడీపీ నేత, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. 44 ఏళ్ల టీడీపీ చరిత్ర సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సాంకేతిక ప్రగతికి మారు పేరుగా నిలిచిందని పేర్కొన్నారు. మహానాడులో రెండో రోజు "తెలుగుజాతి– విశ్వఖ్యాతి" అనే అంశంపై సభలో ఆయన తీర్మానం ప్రవేశపెట్టగా పలువురు నేతలు మద్దతుగా ప్రసంగించారు. చంద్రబాబు స్థితప్రజ్ఞత, లోకేశ్ పోరాట పటిమతో ముందుకు సాగి స్వర్ణాంధ్ర విజన్ సాధిద్దామని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం త్యాగాలు చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నామన్నారు. చంద్రబాబు తన విజన్‌తో నేడు తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం చేస్తున్నారన్నారు. అమరావతి అంటే భవనాలు కాదని, అది తెలుగువారి ఆత్మగౌరవం, తెలుగుజాతి కల అని అన్నారు. చంద్రబాబు ఉన్న చోట అభివృద్ధి, అభివృద్ధి ఉన్న చోట పరిశ్రమలు, పరిశ్రమలు ఉన్నచోట ఉద్యోగాలు వస్తాయని అన్నారు.

గాండ్రించే తెలుగుబిడ్డ ఎన్టీఆర్

ఇది తెలుగు గడ్డ, గాండ్రించే తెలుగు బిడ్డ అని ఎన్టీఆర్ నాటిన ఆత్మగౌరవ స్ఫూర్తి నేటికీ ప్రతి తెలుగు హృదయంలో వెలుగొందుతోందని ఏపీ పౌరసరఫరాల డైరక్టర్ మోకా ఆనంద్‌సాగర్ అన్నారు. చంద్రబాబు పుట్టిన రోజును కూడా మహానాడు లాంటి ప్రజాపండుగగా జరుపుకోవాలనే ఆకాంక్ష టీడీపీ శ్రేణుల్లో, అభిమానుల్లో బలంగా కనిపిస్తోందన్నారు. భారతదేశం మొత్తం గర్వించేలా తెలుగుజాతి గౌరవాన్ని చాటిచెప్పిన ఘనత టీడీపీదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. టీడీపీ జెండా పట్టుకుని ఒక బాధ్యత గల కార్యకర్తగా పనిచేసిన తనను ఈ రోజు ఎంపీగా నిలబెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అమెరికాలో నేడు 1.3 మిలియన్ తెలుగువారు ఉండటమంటే అది చంద్రబాబు వల్లనేనని, ఆయన తీసుకొచ్చిన సంస్కరణల ద్వారానే తెలుగువారు అమెరికాలో ఉండగలుగుతున్నారని కోమటి జయరాం అన్నారు. అమెరికా నుంచి వర్చువల్‌గా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో, రేపు లోకేశ్ దిశానిర్దేశంలో టీడీపీ మరో 40 ఏళ్లు రాష్ట్రం కోసం పనిచేస్తుందన్నారు. తెలుగుజాతి అనగానే మొదట గుర్తుకొచ్చే వ్యక్తి ఎన్టీఆర్ అని, తెలుగింటి ఆడబిడ్డలకు ఆస్తిహక్కు ఇచ్చి, ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వారికి ఆత్మగౌరవం ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని కార్యకర్త ఓం ప్రకాష్ అన్నారు. యువతను గంజాయి మత్తులో ముంచి వారి భవిష్యత్తును నాశనం చేసింది జగనేన్నారు.

## గొడ్డలి పార్టీ నెవర్ అగైన్.. ఎన్డీయే అగైన్ అండ్ అగైన్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నేరాలు, ఘోరాలు చేస్తోంది. రాజకీయాల్లో ఇలాంటి వాటిని నేనెప్పుడూ ఊహించలేదు. బాబాయిని హత్య చేసి నా చేతికే మరక అంటించే ప్రయత్నం చేశారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయింది. ప్రతిపక్ష హోదా పోయింది. అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్రలు, కుతంత్రాలు చేయడం మానలేదు. అలాంటి గొడ్డలి పార్టీ వేటు రాష్ట్రంపై పడకూడదన్నదే నా తపన. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్. ఎన్డీయే అగైన్ అండ్ అగైన్ అనేది ప్రతి ఒక్కరి నినాదం కావాలి' అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పిలుపిచ్చారు. మహానాడు రెండో రోజు శుక్రవారం ఆయన ముగింపు ప్రసంగం చేశారు. దేశంలో ఏ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు, ఇతర వర్గాల విభాగాలు ఉంటాయని.. కానీ గొడ్డలి పార్టీ ఏడు విభాగాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని ధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ధ్వజమెత్తారు. 'ఆ పార్టీకి గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల కోసం పేటీఎం బ్యాచ్, హత్యారాజకీయాల కిరాయి హంతకుల బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్.. విభాగాలుగా ఉన్నాయి. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు అర్ధమయ్యేలా చెప్పడాన్ని ఎంత బాధ్యతగా తీసుకుంటారో.. గొడ్డలి పార్టీ కుట్రలను ఎండగట్టే విషయంలోనూ అంతే బాధ్యత తీసుకోవాలి' అని కార్యకర్తలకు సూచించారు. పరీక్షలు, టీచర్ నియామకాలు పూర్తయిన 6 నెలల తర్వాత..గొడ్డలి పార్టీ నాయకులు ఎలాంటి సిగ్గూ లేకుండా డీఎస్సీపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని, యువతలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ శ్రేణులు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

గత ప్రభుత్వ నిర్వాకంతో అన్ని వ్యవస్థలూ ధ్వంసమయ్యాయి. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సంక్షేమం చేస్తూనే అభివృద్ధి పనులు పెద్దఎత్తున చేపడుతున్నాం. గత పాలకులు ప్రజావేదికను కూల్చారు. పెట్టుబడులను తరిమేసి విధ్వంసం సృష్టించారు. దీంతో రాష్ట్రానికి పెట్టుబడిదారులు రావాలంటే భయపడ్డారు. కూటమి వచ్చాక ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించి విశ్వాసం కల్పించాం. అమరావతి, పోలవరం ప్రాజెక్టు, స్టీల్ ప్లాంట్లను తిరిగి నిలబెట్టేందుకు కేంద్రం సహకరించింది. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు ఆక్సిజన్ ఇచ్చాం. ఇదేమీ సులువుగా అయిపోలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ఏ కేంద్ర మంత్రి దగ్గరకు వెళ్లినా తిరిగి మన చేతికే కాగితాలిచ్చిన పరిస్థితి. రూ.12 వేల కోట్లతో మళ్లీ ఆ పథకాలను పునరుద్ధరించాం. కుప్పకూలిన వ్యవస్థలన్నిటినీ సరిదిద్దాం. గతంలో పరదాల పాలన జరిగితే.. ఇప్పుడు ప్రజల మధ్య పాలన చేస్తున్నాం. గతంలో బటన్ నొక్కుడు పాలన ఉంటే.. ఇప్పుడు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకం అందిందో లేదో అడిగి తెలుసుకుంటున్నాం. సీఎం అంటే కామన్ మ్యాన్ అనే విధానంలో పాలన సాగిస్తున్నాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి సంస్థలు వచ్చాయంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది. మనపై నమ్మకంతో పెట్టుబడులు పెద్దఎత్తున వస్తున్నాయి. 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలిగాం. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు(ఎ?ఫడీఐ)ల్లో 25 శాతం మనకే వచ్చాయంటే మన విశ్వసనీయత అర్ధమవుతుంది. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టు వచ్చిదంటే రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎలా ఉందో తెలుస్తుంది. యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించాలన్నది మా లక్ష్యం. 2047 నాటికి ఏపీని, ప్రపంచంలో తెలుగుజాతిని నంబర్ వన్‌గా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాను. విజన్–2047 సాధించేందుకు పది సూత్రాల ద్వారా ఒక్కో మెట్టూ ఎక్కుతున్నాం. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం. పోర్టులు, ఎయిర్‌పోర్టుల వంటి మౌలిక సదుపాయాలతోపాటు పరిశ్రమలకు తగిన మానవ వనరులను కూడా తయారుచేసే దిశగా ముందుకెళ్తున్నాం. నైపుణ్యాల కల్పన కోసం జాతీయ, అంతర్జాతీయ అత్యుత్తమ సంస్థలను తీసుకొస్తున్నాం. ఏఐ, క్వాంటమ్ లాంటి అంశాల్లోనూ మన యువతకు పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.

ప్రతి ఎన్నికల్లో గెలవాలి..

ప్రజాజీవితంలో ఉండేవాళ్లకు ఓపిక అవసరం. ఏ స్థాయి వాళ్లకైనా క్యారెక్టర్ ముఖ్యం. మరక అంటకూడదు. ఎవరూ వేలెత్తి చూపని విధంగా మన పనితీరు ఉండాలి. స్థానిక ఎన్నికల్లో అందరం కలిసి సత్తా చాటాలి. ప్రతి ఎన్నికల్లో గెలవాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. ఎన్డీయే పార్టీలు, నేతలు, కార్యకర్తలతో సమన్వయంతో, సఖ్యతగా మెలగండి. ప్రభుత్వం చేసిన మంచి పనుల్ని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలి. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలి. అర్హులకు పథకాలు అందేలా చూడాలి.

మహానాడులో విరాళాల వెల్లువ

మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీకి విరాళాలు వెల్లువెత్తాయి. రెండు (బుధ, గురు) రోజుల్లో రూ.25.61 కోట్ల విరాళాలు పార్టీకి సమకూరాయి. తొలి రోజు రూ.11.70 కోట్లు రాగా, రెండో రోజు రూ.13.91 కోట్లు వచ్చాయి. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.కోటి విరాళం అందజేశారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడి కుమార్తె తన తొలి జీతాన్ని విరాళంగా ఇచ్చారు. ఇంకా పలువురు నేతలు విరాళాలు అందజేశారు.

ఇది మహిళా మహానాడు..

ఇది మహిళా మహానాడు. ఎన్నికల్లో దేశంలోనే మొదటిసారి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతాం. టీడీపీ ఏ పాలసీ చేసినా యువతను దృష్టిలో పెట్టుకునే చేస్తుంది. జెన్‌జీ, జెన్ అల్ఫాకు మరిన్ని అవకాశాలు కల్పిస్తాం. టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్ర ప్రదేశ్ సాకారమవుతుంది. వెనుకబడిన వర్గాలకు టీడీపీ రుణపడి ఉంది. బడుగులకు అండగా ఉంటాం. ఎల్‌నినో కారణంగా ఈసారి వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నా.. సక్రమ నీటి నిర్వహణతో ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం. విద్యుత్ చార్జీల భారాన్ని మరింత తగ్గించే దిశగా కృషి చేస్తున్నాం. భవిష్యత్‌లో యూనిట్‌కు రూ.1.20 వరకు తగ్గిస్తాం.

# నిర్లక్ష్యానికి గురైన నీటి ప్రాజెక్టులకు పునరుజ్జీవం



క్రైం కౌంటర్ న్యూస్ మే 29: నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులకు పునరుజ్జీవం పోసిన అపర భగీరథుడు చంద్రబాబు అని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. నాగలి గుర్తును పార్టీ జెండాలో పెట్టి రైతు ఆత్మగౌరవానికి టీడీపీ ప్రతీకగా నిలిచిందని చెప్పారు. గురువారం మహానాడులో 'అన్నదాతకు అండగా' అనే తీర్మానాన్ని ఆయన ప్రవేశపెట్టారు. దీనిని బలపరుస్తూ పలువురు నేతలు, పరుచూరు నియోజకవర్గానికి చెందిన రైతు మాట్లాడారు. ధూళిపాళ్ల ప్రసంగిస్తూ.. తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులతో రాయలసీమకు సాగునీరు అందించిన ఘనత టీడీపీదేనన్నారు. ఎన్టీఆర్ రైతులకు రూ.50కే హార్స్‌పవర్ అందించి వ్యవసాయానికి అండగా నిలిచారని చెప్పారు. బీడు భూములను పచ్చని పొలాలుగా మార్చిన సాగునీటి ప్రాజెక్టుల వెనుక చంద్రబాబు విజన్ ఉందన్నారు. నదుల అనుసంధానానికి కృషిచేస్తున్నారని.. విజన్-2047లో భాగంగా 5 ప్రధాన నదులు, 69 ఉపనదులను అనుసంధానించనున్నట్లు తెలిపారు. జగన్ పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానానికి చేరిందని, జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఆ ప్రాజెక్టుకు కేంద్రమిచ్చిన రూ.3500 కోట్లను ఇతర అవసరాలకు మళ్లించిందని ధ్వజమెత్తారు. 23 నెలల్లోనే పోలవరానికి రూ.7862 కోట్ల అడ్వాన్స్ నిధులు రాబట్టామని చెప్పారు. అన్నదాతే రాష్ట్రానికి బలం అనే భావనతో టీడీపీ జెండాలో రైతులకు, నాగలికి ప్రాధాన్యమివ్వడం ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనమని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ గురించి మాట్లాడాల్సి వస్తే తెలుగుదేశం పార్టీకి ముందు, తెలుగుదేశం పార్టీకి తర్వాత అనే విధంగా ఉందన్నారు. చంద్రబాబు 1997లో నీటివినియోగదారుల సంఘాలను తీసుకొచ్చి రైతులకు నీటి నిర్వహణలో భాగస్వామ్యం కల్పించారని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ తెలిపారు. గత ప్రభుత్వం రీసర్వే నిడివి తగ్గించి 21 రోజులకు పరిమితం చేసి రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్తం చేసిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కూడా మాట్లాడారు.తెలంగాణ టీడీపీ నేత దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. బుధవారం ఒక పత్రిక పిచ్చి రాతలు రాసిందని.. ఎవరో ఒక నాయకుడు తెలంగాణ పదం గురించి మాట్లాడిన చరిత్రను చంద్రబాబుకు ఆపాదిస్తూ విషపు రాతలు రాసిందని ధ్వజమెత్తారు. కమిటీలు వేసి తెలంగాణలో పార్టీని మళ్లీ బలోపేతం చేస్తామని యువనేత లోకేశ్ చెప్పగానే భయం పుట్టుకుని ఈ రాతలు రాశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నదుల అనుసంధానాన్ని పూర్తిగా సమర్థిస్తున్నామన్నారు.

లోకేశ్ మా ఊర్లో 130 బోర్లు తవ్వించారు...

రైతులు నీటి కోసం రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి, వర్షాలపై ఆధారపడి వ్యవసాయం సాగుతున్న సమయంలో లోకేశ్ పరుచూరు నియోజకవర్గంలోని తమ గ్రామానికి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకుని 130 జలసిరి బోర్లు తవ్వించారని టీడీపీ కార్యకర్త వేమయ్య చెప్పారు. వాగులపై 8 చెక్‌డ్యామ్‌లు నిర్మించి భూగర్భజలాలు పెరిగేలా చేశారని, నాగార్జునసాగర్ కాలువ పూడికతీతతో ప్రతి ఎకరాకు నీరందేలా చేశారన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందుతోందన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

మహానాడు వేదికగా సీఎం తీర్మానం

తెలుగుజాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని గురువారం మహానాడు వేదికపై ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలంటూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. 'తెలుగు ప్రజల మనోభావాలు గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది. ఇది ప్రతీ తెలుగువారి కోరిక. దేశ రాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతునా. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే సీఎం అయ్యారు. ప్రాంతీయ పార్టీ అయినా దేశ రాజకీయాల్లో కీలక ప్రాత పోషించింది. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించింది. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ.. మహిళలకు భరోసా.. కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అయింది. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని శాశ్వత నినాదంగా ఎన్టీఆర్ మార్చారు. నిన్న లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్లను మనమే ప్రారంభిద్దాం. కేంద్రాన్ని మరోమారు కోరదాం' అని చంద్రబాబు అన్నారు.

పథకాల్లో ఎన్టీఆర్, విజన్‌లో బాబు గ్రేట్

44 ఏళ్ల ప్రస్థానం.. పోరాటాలపై తీర్మానం టీడీపీ 44 ఏళ్ల ప్రస్థానం.. పోరాటాలపై తీర్మానాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తున్నానని ప్రకటన చేసినప్పుడు ఆయన వెంట పెద్దపెద్ద వాళ్లు ఎవరూ రాలేదు. సామాన్యులు మాత్రమే అండగా నిలిచారు. పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు. శ్రీశైలం ప్రాజెక్టును సాగు, తాగునీరు ఇచ్చే విధంగా తెలుగుగంగకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే.. మిగులు జలాల పేరుతో తెలుగు గంగను అడ్డుకునే ప్రయత్నం వైఎస్ చేశారు. రామారావుపై అవినీతి ఆరోపణలు చేసి కోర్టుకు రాకుండా పారిపోయాడు. విజన్ 2020తో ఉమ్మడి రాష్ట్ర గతిని మార్చిన నాయకుడు చంద్రబాబు. దేశానికి లోకేశ్ దిక్సూచీగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రకటించిన లోకేశ్ అభినందనీయుడు' అని అన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. 33% మహిళా రిజర్వేషన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన లోకేశ్‌కు రాష్ట్ర మహిళల తరఫున శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. చెట్టుపై ఉన్న పక్షి కొమ్మను నమ్ముకోదని, తన రెక్కల బలాన్ని నమ్ముకుంటుందని తెలంగాణ టీడీపీ సీనియర్ నేత నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. టీడీపీ కూడా తన కార్యకర్తల బలాన్నే నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు.



# ఉక్కుకు కోక్ కొరత

క్రైం కౌంటర్ న్యూస్ మే 29: స్టీల్‌ప్లాంటు పరిస్థితి ముందు నుయ్యి...వెనుక గొయ్యి అనే చందంగా మారింది. స్టీల్ తయారీలో కీలకమైన కోక్ ధర ప్రపంచ మార్కెట్‌లో రోజురోజుకూ పెరిగిపోతోంది. కోకింగ్ కోల్ తెచ్చుకుని ఇక్కడే కోక్ తయారు చేసుకుంటే టన్నుకు రూ.25 వేల కంటే తక్కువే అవుతుంది. కానీ అందుకు అత్యంత కీలకమైన కోక్ ఓవెన్ బ్యాటరీలు ప్లాంటులో శిథిలావస్థకు చేరడంతో అవసరమైన మేర కోక్ తయారు చేసుకోలేని పరిస్థితి. దీనివల్ల ప్లాంటు రెండు రకాలుగా నష్టపోతోంది. కోకింగ్ కోల్ తీసుకువచ్చి కోక్ తయారుచేసుకుంటే ఉత్పత్తి వ్యయం తగ్గడమే కాకుండా ఓవెన్ల ద్వారా వచ్చే వృథా వాయువులతో రోలింగ్ మిల్స్ అన్నీ 100 శాతం నడుస్తాయి. దానివల్ల ఫినిషెడ్ స్టీల్ తయారవుతుంది. మార్కెట్‌లో అమ్ముకుంటే మంచి రేటు వస్తుంది.

రోజూ 3 నుంచి 4 వేల టన్నుల కోక్ కొనుగోళ్లు

ప్లాంటులో 100 శాతం స్టీల్ ఉత్పత్తి కోసం రోజుకు 8 వేల టన్నుల కోక్ అవసరం. అందుకోసం కోక్ ఓవెన్ల నుంచి 350కు పైబడి పుషింగ్స్ తీయాలి. కానీ ఆ స్థాయిలో పుషింగ్స్ రాకపోవడంతో రోజుకు 3 వేల నుంచి 4 వేల టన్నుల కోక్ కొంటున్నారు. కోక్ ఇప్పుడు మార్కెట్‌లో టన్ను రూ.39 వేలు ఉంది. అంటే టన్నుపై అధమంగా రూ.10 వేలు అదనంగా వెచ్చించాల్సి వస్తోంది. అలాగే పెల్లెట్లు కూడా కొనాల్సి వస్తోంది. ఈ రెండింటినీ కొంటూ స్టీల్ తయారుచేస్తే రోజుకు రూ.30 కోట్లు నష్టం వస్తుందని ఇటీవల ఓ సమావేశంలో ప్లాంటు అధికారులు వెల్లడించారు.

బ్లాస్ట్ ఫర్నేస్ ఆపేందుకు అంగీకరించని మంత్రిత్వ శాఖ

నష్టాలు తగ్గించుకోవాలంటే మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో (బీఎఫ్) ఒకదానిని ఆపాలనేది ప్లాంటు అధికారుల ఆలోచన. దానివల్ల ఆ బ్లాస్ట్ ఫర్నేస్‌కు అవసరమైన గ్యాస్‌ను కూడా రోలింగ్ మిల్స్‌కు ఉపయోగించుకొని ఫినిష్డ్ స్టీల్ తయారు చేసుకోవచ్చు. దీనివల్ల ముడి పదార్థాలకు వెచ్చించే వ్యయం కూడా తగ్గుతుంది. ఈ వ్యూహం ప్రకారం ముందుకు వెళ్లాలని అనుకున్నారు. ఇదే విషయం ఉక్కు మంత్రిత్వ శాఖకు తెలియజేస్తే...ససేమిరా అన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. రూ.14 వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇచ్చినప్పుడు మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడుపుతామని హామీ ఇచ్చారని, ఆ మాట నుంచి వెనక్కి వెళ్లడానికి వీల్లేదని చెప్పినట్టు తెలిసింది. దీంతో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడపడానికే నిర్ణయించారు. అదే సమయంలో రోలింగ్ మిల్స్ 100 శాతం నడవడానికి అవసరమైన వృథా వాయువులు కోక్ ఓవెన్ల నుంచి ఉత్పత్తి చేయాలని ఆ విభాగంపై ఒత్తిడి పెడుతున్నారు. రోజుకు ఎలా లేదన్నా 300 పుషింగ్‌లు అయినా తీయాలని చెబుతున్నారు. పాడైన వాటితో ఆ స్థాయిలో పుషింగ్‌లు తీయలేమని అధికారులు వాపోతున్నారు.

15 లక్షల టన్నుల నిల్వలు

స్టీల్‌ప్లాంటు 100 శాతం స్టీల్ ఉత్పత్తి చేయలేకపోతోంది. తయారైన ఉక్కును 40 శాతం మాత్రమే స్టీల్‌గా మారుస్తోంది. ప్రస్తుతం ప్లాంటులో 15 లక్షల టన్నుల సెమీ ఫినిషెడ్ స్టీల్ బ్లూమ్ రూపంలో నిల్వ ఉంది. వీటిని రోలింగ్ మిల్స్‌కు పంపితేనే మార్కెట్‌లో విక్రయించుకోవడానికి అవసరమైన ఫినిషెడ్ స్టీల్ వస్తుంది. ఆ రోల్స్‌కు అవసరమైన గ్యాస్ ప్రస్తుతం ఉత్పత్తి కావడం లేదు. ఇదీ సమస్య. మెడ్‌టెక్ జోన్ నుంచి ఇండేన్ సంస్థ ఇచ్చే పీఎన్‌జీ కూడా అవసరాలు తీర్చలేకపోతోంది. ఈ సమస్య నుంచి ఎలా గట్టెక్కాలా?...అని ఉక్కు అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

# లంచం ఇవ్వనిదే పనులు చేయడం లేదన్న ఆరోపణలు

క్రైం కౌంటర్ న్యూస్ మే 29: జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు నానాటికీ తీసికట్టుగా మారుతున్నదనే విమర్శలు అధికం అవుతున్నాయి. ఏ పని చేయాలన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు ఆరోపణలు వస్తుండడంతో రెవెన్యూ ఉద్యోగులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రత్యేక దృష్టి సారించినట్టు సమాచారం. స్వల్ప వ్యవధిలోనే అనకాపల్లి, కశింకోట, నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు నిర్వహించి, లంచం తీసుకుంటున్న అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసులు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనం.


కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో పారిశ్రామిక రంగం పరుగులు పెడుతున్నది. దీంతో భూముల క్రయవిక్రయాలు భారీగా పెరిగాయి. ఇదే అదనుగా భావిస్తున్న రెవెన్యూ శాఖలో కొందరు ఉద్యోగులు ప్రతి పనికీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అత్యధిక మండలాల్లో రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. భూ రికార్డుల ట్యాంపరింగ్, 22ఏ జాబితాల్లో అక్రమ సవరణలు, అసైన్డ్ భూముల మార్పిడి, ఆన్‌లైన్ అడంగల్-1బీ రికార్డులలో మార్పులు వంటి వాటికి సంబంధించినవి అధికంగా వున్నట్టు తెలిసింది. లంచం సొమ్మును నేరుగా తీసుకోకుండా దళారుల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనకాపల్లి, కశింకోట, నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, ఎలమంచిలి మండలాల్లో ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారాల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని సమాచారం. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్‌లోని గొలుగొండ, రోలుగుంట, నాతవరం మండలాల్లో రెవెన్యూ ఉద్యోగుల సాయంతో నకిలీ ధ్రువపత్రాలతో గిరిజనుల భూముల్లో అక్రమార్కులు పాగా వేస్తున్నారు. దాదాపు అన్ని తహశీల్దారు కార్యాలయాల పరిధిలో అసైన్డ్ భూములను నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్‌గా మార్చడం, భూ రికార్డుల్లో సవరణలు చేసి ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చడం, మధ్యవర్తుల ద్వారా భారీ మొత్తాలు తీసుకొని పేర్లు తొలగించడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల నక్కపల్లి తహశీల్దారు కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న ఒక వీఆర్ఓ ఏకంగా



లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడడం రెవెన్యూ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కొన్ని మండలాల్లో భూ యాజమానుల అనుమతి లేకుండానే వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటీవల ఎలమంచిలి, మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో 22ఏ జాబితా నుంచి భారీగా భూములను తొలగించినట్టు తెలిసింది. ఐదు ఎకరాల లోపు భూములు అయితే 22ఏ రికార్డు నుంచి తొలగించేందుకు ఆర్డీఓ, తహశీల్దారు క్షేత్ర పర్యటన నివేదికలు సరిపోతాయి. దీనిని అడ్డం పెట్టుకొని కొందరు పైస్థాయి రెవెన్యూ అధికారులు ఏకమై గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తూ, కాసులు దండుకుంటున్నట్టు సమాచారం. ఇటీవల అనకాపల్లి పట్టణంలో దేవదాయ శాఖకు చెందిన ఒక భూమి విషయంలో ఆర్డీఓ స్థాయి అధికారి ఏకంగా ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా ఎండార్స్‌మెంట్ జారీ చేశారు. తరువాత దీనిపై పలువురు ఫిరాదు చేయడంతో ఆ ఉత్తర్వులను రద్దు చేశారు.

ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు 350కిపైగా అర్జీలు అందితే, అందులో సగానికిపైగా అర్జీలు భూ సమస్యలు, వివాదాలకు సంబంధించినవే ఉండడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసీబీ నిఘా పెంచిన నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలో కూడా తనిఖీలు జరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఇటీవల 22ఏ భూముల వ్యవహారాలపై ప్రభుత్వం రీ-వెరిఫికేషన్ చేపట్టిన నేపథ్యంలో జిల్లాలో గతంలో జరిగిన భూ లావాదేవీలు, ఫ్రిహోల్డ్ మార్పులు, సర్వే రికార్డుల సవరణలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్టు సమాచారం. అధికారికంగా ఫిర్యాదులు అందిన కేసులతోపాటు అనుమానాస్పద లావాదేవీలపై జిల్లా స్థాయిలో విచారణలు కూడా కొనసాగుతున్నాయని తెలిసింది. ముఖ్యంగా వెబ్‌ల్యాండ్, మీభూమి, రిజిస్ట్రేషన్ డేటా మధ్య వ్యత్యాసాలు ఉన్న కేసులను గుర్తించి సాంకేతిక ఆధారాలు సేకరిస్తున్నట్టు సమాచారం.




# నగరంలో క్షీణిస్తున్న గాలి నాణ్యత

క్రైం కౌంటర్ న్యూస్ మే 29: విశాఖపట్నంలో గాలి నాణ్యత క్రమంగా క్షీణిస్తోంది. పది రోజుల్లో ఏడు రోజులు ప్రమాదకరమైన స్థాయిలో ఉంటోందని ఒక అధ్యయనంలో వెల్లడైంది. జిల్లాలో పరిశ్రమలు, పోర్టు కార్యకలాపాలు, వాహనాల రద్దీయే దీనికి కారణమని తేల్చింది.

హైదరాబాద్‌కు చెందిన రెస్పైర్ లివింగ్ సైన్సెస్ అనే సంస్థ విశాఖపట్నంలో 2024 నుంచి 2026 ఏప్రిల్ వరకు గాలి నాణ్యత, కాలుష్యంపై అధ్యయనం చేసింది. ఆ వివరాలను గురువారం మీడియాకు విడుదల చేసింది. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మానటరింగ్ స్టేషన్ నుంచి 2026లో జనవరి-ఏప్రిల్ వరకు తీసుకున్న గణాంకాల ప్రకారం పీఎం 10 (10 మైక్రో మీటర్లు, అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన గాలిలో తేలియాడే అతి చిన్న ధూళి కణాలు) జాతీయ స్థాయి ప్రామాణికం కంటే అధికంగా నమోదైంది. ఆ నాలుగు నెలల్లో 70.68 శాతం రోజులు ఇలా ఎక్కువగానే ఉండడం గమనార్హం. గత రెండేళ్లలో నైట్రోజన్ డయాక్సైడ్ స్థాయి కూడా 32 శాతం అధికంగా రికార్డు అయ్యింది. రాష్ట్రంలో అత్యంత కాలుష్య కేంద్రంగా విశాఖ గుర్తింపు తెచ్చుకుందని ఆ సంస్థ పేర్కొంది.- 2026లో పీఎం10 వార్షిక సగటు 139.58 మైక్రోగామ్స్‌గా రికార్డు అయింది. ఇది జాతీయ ప్రమాణానికి రెట్టింపు.

- రాష్ట్రంలో అత్యంత కాలుష్య కేంద్రంగా వరుసగా మూడో ఏడాది కూడా జీవీఎంసీ మానటరింగ్ సెల్ రికార్డులకు ఎక్కింది. - పారిశ్రామిక వ్యర్థాలు, పోర్టులో సరకు రవాణా, ఆయిల్ రిఫైనరీల ఆపరేషన్లు, స్టీల్ ప్లాంటు, వాహనాల కాలుష్యమే దీనికి కారణంగా గుర్తించారు.





## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని మంత్రి నారా లోకేశ్ మహానాడు వేదిక మీద ప్రకటించడం దేశానికే ఆదర్శమని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె క్రిష్ణమ్మ అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ?థ్యాంక్ లోకేశ్ కార్యక్రమం చేపట్టి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతక ముందుకు ప్ల కార్డులు, బ్యానర్లు పట్టుకుని మహిళలు విశ్వేశ్వరయ్య సర్కిల్‌లో ర్యాలీ నిర్వహిం చారు. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంటింటికి పరిమితమైన మహిళల్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన ఏకైక పార్టీ తెలుగు దేశం అన్నారు. కేంద్రంలో మహిళా బిల్లు ఆమోదం పొందకపోయినా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పింస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించడం అభినందనీయమన్నారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కపట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ దివంగ తనేత ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన మహనీయుడని తెలిపారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మహానాడు వేదికగా చంద్ర బాబు నాయుడు మహిళలకు ఎన్నో హామీలు ప్రకటిం చడం హర్షించ దగ్గ విషయని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కైపా పద్మలతారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి, కోట్ల కవితమ్మ, చిన్నమ్మి, విజయలక్ష్మి, మాలిని తదితరులు పాల్గొన్నారు.

## ఇలాగేనా చెత్తను తొలగించేది?



**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** చెత్తను తొలగించేది ఇలా గేనా.. ఏ మాత్రం బాధ్యత లేదా అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన పలాస వెళుతూ మార్గమధ్యంలో నగరం లోని ఆరంగివీధి జంక్షన్ వద్ద కాలువ పక్కనే చెత్త ఉండ డాన్ని గమనించారు. వెంటనే కారు ఆపి దిగి హెల్తాఫీసర్ డా.సుధీర్‌ను పిలిపించారు. చెత్తను శుభ్రం చేసే విధానం ఇదేనా అని ప్రశ్నించారు. స్వయంగా చేతికి గ్లౌజులు వేసుకు ని చెత్తను తొలగించే విధానాన్ని వివరించడంతో పాటు చెత్తను తొలగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఎంహెచ్‌వోకు వెంటనే షోకాజ్ జారీ చేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ హెచ్.కూర్మారావు, సచివాలయ కార్యదర్శి కావ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హుటాహుటిన అక్కడికి చేరుకు న్నారు. ప్రతీరోజూ శుభ్రంచేస్తున్నామని కావ్య కలెక్టర్ కు వివ రించడంతో ఆయన ఆగ్రహానికి గురయ్యారు. అలా అయితే ఇది ఏమిటని స్వయంగా తన చేత్తో చెత్తను తీసి చూపించారు. వెంటనే సచివాలయ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని కార్పొరేషన్ కమిషనర్ కూర్మారావుకు ఆదేశించారు.

## నేరుగా పరిష్కార పత్రాలివ్వండి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతినీ జాప్యం లేకుండా పరిష్కరించి నేరుగా పరిష్కార పత్రాలు అందజేయాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మూడో విడత ప్రత్యేక ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ సమస్యలను విన్నవించుకొన్నారు. కలెక్టర్ రాజకుమారి తోపాటు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మొదటి వారం 578, రెండో వారంలో 524 ఫిర్యాదులు అందగా ఈ వారం 400 ఫిర్యాదులు నమోదయ్యాయని తెలిపారు. మొత్తం మూడు వారాల్లో 1500 వరకు వినతులు అందా యన్నారు. ఇప్పటికే 400 సమస్యలను పరిష్కరించామని అన్నారు. జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించి దరఖాస్తుదారులకు పరిష్కార పత్రాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకోనిరావాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీవో విశ్వనాథ్, వివిధ శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు




**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రహదారులు రక్తసిక్తం అయ్యాయి. శుక్రవారం వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఐదుగురు దుర్మరణం చెందగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పేరాయిపల్లె మెట్ట వద్ద కొత్త కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఓ వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. కాగా పేరాయిపల్లెమెట్ట వద్ద జరిగిన ప్రమాద ఘటనను చూస్తూ ఆటోలో వెళ్తున్న వ్యక్తి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చి ఓ కారు ఢీకొట్టింది. అతడు అక్కడికక్కడే మరణించాడు. ఆదోని మండలం గణేకల్లు గ్రామ సమీపంలోని సాయిబాబా గుడి వద్ద బైక్‌ను ఆటో ఢీకొనగా ముగ్గురు మరణించారు. వీరిలో ఇద్దరు ప్రాణ స్నేహితులు ఉన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వృద్ధుడు సైతం మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలతో ఆయా కుటుంబాల్లో విషాద చాయలు అలుముకున్నాయి.అప్పటివరకు కళ్లముందే తిరుగుతూ నవ్వుతూ సాగిపోయిన ఆప్రాణాలు క్షణాల వ్యవధిలో అనంత వాయువుల్లో కలిసిపోయాయి. విధి ఆడిన వింత నాటకానికి మూడు కుటుంబాల్లో ఎన్నటికీ పూడ్చలేని శోకం మిగిలింది. ఒకేఒక్క రోడ్డు ప్రమాదం.. అటు గణేకల్లు, ఇటు కౌతాళం గ్రామాల్లో పెను విషాదాన్ని నింపింది. బైక్, ఆటో ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు యువకులతో పాటు ఓ వృద్ధుడు మృతిచెందారు. వివరాలు.. ఆదోని మండలం గణేకల్లు గ్రామానికి చెందిన రామాంజనేయులు, పద్మ దంపతుల ప్రథమ సంతానం తలారి మహేంద్ర(17) అదే గ్రామానికి చెందిన పెద్ద బంగారయ్య, అయ్యమ్మల పెద్ద కుమారుడు వీరేష్(19) ప్రాణస్నేహితులు. శుక్రవారం రాత్రి పాండవగల్లులో భోజనం ముగించుకొని ఇద్దరు బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరారు. ఆదోని మండలం గణేకల్లు గ్రామ సమీపంలోని సాయిబాబా గుడి వద్దకు రాగానే మృత్యువు ఆటో రూపంలో ముంచుకొచ్చింది. ఎదురె దురుగా వచ్చిన వాహనాలు బలంగా ఢీకొనడంతో మహేంద్ర, వీరేష్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కౌతాళం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త విశ్వనాథ్ (68) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన బ్యాంక్ లోన్ రెన్యూవల్ నిమిత్తం ఆదోని కెనరా బ్యాంకుకు వచ్చారు. పని ముగించుకుని తిరిగి ఆటోలో కౌతాళానికి ప్రయాణమయ్యారు. ఆటోలో మరో పదిమంది ప్రయాణికులు సురక్షితం గా ఉన్నప్పటికీ డ్రైవర్ పక్కనే కూర్చొన్న విశ్వనాథ్ తీవ్రంగా గాయపడి మరణించారు.

మిన్నంటిన రోదనలు

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఇన్ చార్జి డీఎస్పీ భార్గవి, తాలూకా సీఐ నల్లప్ప, ఎస్ఐ విద్యశ్రీ ఘటనా స్థలికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో మృతుల కుటుంబ సభ్యు ల ఆక్రందనలు ఇక్కడున్న వారిని సైతం కన్నీరు పెట్టించాయి. కళ్లముందే తిరిగిన బిడ్డలు ఇలా శవాలైపోయారా అం టూ ఆతల్లులు గుండెలు బాదుకుంటూ రోదించారు. ఈ ఘటనపై తాలూకా ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొత్త కారు రిజిస్ట్రేషన్ చేయించుకొని వస్తూ డివైడర్‌ను ఢీకొట్టి ఓ వ్యక్తి మరణించాడు. ఇదే ప్రమాద ఘటనను చూస్తూ రోడ్డు దాటుతున్న మరో వ్యక్తిని కారు ఢీకొట్టగా అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లెమెట్ట వద్ద శుక్రవారం చోటుచేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. వివరాలు.. చాగలమర్రి మండలం చిన్నవంగలికి చెందిన టీడీపీ నాయకుడు నరేంద్రరెడ్డి(37) ఇటీవలే కారు కొన్నాడు. నంద్యాలలో కారు రిజిస్ట్రేషన్ చేయించుకొని చాగలమర్రికి తిరిగి వెళ్తుండగా పేరాయిపల్లెమెట్ట సమీపంలో కారు అతివేగంగా డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేంద్రరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న నర్సిరెడ్డి, నాగేంద్రరెడ్డి, శేఖర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నం ద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు నరేంద్రరెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

రోడ్డు దాటుతుండగా..

పేరాయిపల్లెమెట్ట వద్ద జరిగిన ప్రమాద ఘటనను చూస్తూ రోడ్డు దాటుతుండగా కారు వేగంగా వచ్చి ఓ వ్యక్తిని ఢీకొనగా అతడు అక్కడికక్కడే మరణించినట్లు పోలీసులు తెలిపారు. నంద్యాల మండలం అయ్యలూరుకి చెందిన కంబగిరి(38) చాగలమర్రి మండలం బ్రాహ్మణపల్లెలో జరుగుతున్న జాతరకు కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో వెళ్తున్నాడు. పేరాయిపల్లె మెట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూస్తూ చిన్నగా రోడ్డు దాటుతుండగా వెనుక వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొ ట్టింది. కంబగిరి అక్కడికక్కడే మృతిచెందగా భార్య ఇందిరమ్మ, కుమార్తె సుమలత కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ప్రమాదాలపై వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. హైవేపై నిమిషాల వ్యవధిలో రోడ్డు ప్రమాదాలు జరగడంతో గంట సేపు వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి.

# హాలం పట్టి బంగారు పండించండి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:** ఫ్యాక్షన రక్కసి జోలికి వెళ్లొద్దని, హాలం పట్టి పొలంలో బంగారు పండించాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సూచించారు. శుక్రవారం హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ఎడమవైపు 57 నెంబరు వద్ద తూము(స్లూయిస్) నిర్మా ణా నికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం కేఈ క్రిష్ణమూర్తి హయాంలో తూము ఏర్పాటుకు ప్రతిపాదన జరిగిందన్నారు. గత ప్ర భుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. మళ్లీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం తూము నిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నార్లాపురం, అల్లు గుం డు, బొమ్మిరెడ్డిపల్లి, మల్లెపల్లి, వెంకటాపురం గ్రామాల్లో తాగునీటితో పాటు సుమారు 1000 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నా రు. టీడీపీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, వ్యవసాయం చేసుకొని ప్రశాంత జీవనం గడపాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుడు సుబ్బారాయుడు, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడు, సింగిల్ విండో చైర్మన రమాకాంతరెడ్డి, హెచఎనఎస్ఎస్ అధికారులు ఎస్ఈ రాజన్నబాబు, ఈఈ ప్రసాద్‌రావు, డీఈఈ హరిప్రసాదు, ఏఈ వేంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

మూడు వేల ఎకరాలకు సాగునీరు

క్రిష్ణగిరి: హంద్రీ నీవా కాల్వకు స్లూయిజ్ కాల్వ ఏర్పాటుతో మూడు వేల ఎకరాలు సస్యశామలం కానున్నాయని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శుక్రవారం హంద్రీ నీవా ప్రధాన కాల్వ 71వ కిలోమీటర్ దగ్గర స్లూయిజ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం పరిధిలో హంద్రీ నీవా కాల్వకు 8 స్లూయిజ్ గేట్లను ఏర్పాటు చేసి రైతులకు సాగు నీరందిస్తామని అన్నారు. దీంతో రైతులు బంగారు పంటలు పండించుకోవచ్చని, ఎవరు వలస వెళ్లే పరిస్థితి రాదని అ న్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ చైర్మన నబి సా హెబ్, మర్రి శ్రీరాములు, ఎల్వీ ప్రసాద్, దామోదర్ నాయుడు, మ హ్మద్ రఫీ, రాంబాబు రెడ్డి, జ్యోతి గౌడ్, చంద్ర, శివరాముదు, రామాంజనేయులు, లతీఫ్, సజ్జద్ అహ్మద్ తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్యే కేఈ రాక

మద్దికెర: మండల పరిధిలోని బొమ్మనపల్లి, హంపా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు రానున్నారని మాజీ సర్పంచ బొమ్మనపల్లి ఆంజనేయ, పత్తికొండ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన అశోక్ కుమార్, కార్యదర్శి పరమేశ్వరప్ప తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో రూ. 32 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, హంపా గ్రామంలో రూ. 22లక్షలతో నిర్మించిన హెల్త్ క్లీనిక్ ప్రారంభోత్సవానికి వస్తున్నారని, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

తుగ్గలి: పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు జొన్నగిరికి వస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుపాల్‌నాయుడు, వెంకట్రా ముడు చౌదరి, మాజీ అధ్యక్షులు శివరామ్ చౌదరి తెలిపారు. శుక్రవా రం వారు విలేకరులతో మాట్లాడుతూ జొన్నగిరిలో రూ. 40 లక్షలతో జొన్నగిరి-మద్దికెర ప్రధాన రహదారిలో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కేఈ వస్తున్నారన్నారు. పార్టీ నాయకు లు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# 3 రోజుల్లో 50 వేల టన్నుల అక్రమ తవ్వకం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 29:**మా తాత సుద్ధపూస.. అంటూ వైఎస్ జగన్ మాటలు ఎంత బూటకమో శాసనసభాసంఘం నివేదిక బట్టబయలు చేసింది. ఉమ్మడి కడప జిల్లా మంగంపేటలోని బెరైటీస్ గనుల్లో రాజారెడ్డి చేసిన అక్రమాలను 1993లోనే హౌస్ కమిటీ తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. మూడ్రోజుల్లోనే 50 వేల టన్నులు అక్రమంగా తవ్వి తరలించుకుపోయారని తేల్చిచెప్పింది. ఆ నివేదికను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మీడియాకు విడుదల చేశారు. మంగంపేటలో వైఎస్ కుటుంబ అక్రమ మైనింగ్‌పై ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో 1991 సెప్టెంబరు 6న అప్పుడు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు, మరో 10 మంది సభ్యులు ప్రశ్నించారు. సంబంధిత శాఖ మంత్రి సంతృప్తికరంగా సమాధానం ఇవ్వకపోవడంతో మరింత లోతైన విచారణ కోసం హౌస్ కమిటీ వేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీనికి స్పీకర్, సీఎం అంగీకరించారు. కమిటీ చైర్మన్‌గా బి.శేషశయనరెడ్డి ఉండగా.. సభ్యులుగా కోమటి భాస్కరరావు, టి.వెంకయ్య, పి.నరసింహారెడ్డి, జె.రాఘవరావు, కోనేరు రంగారావు, వి.శివరామకృష్ణారావు, పి.ఇంద్రారెడ్డి, ఎంవీ కృష్ణారావు, జి.యాదగిరిరెడ్డి, డి.రాజగోపాల్, సి.నర్సిరెడ్డి, వి.జగపతిరావు ఉన్నారు. కమిటీ తన నివేదికను 1993 మే 24న అసెంబ్లీకి సమర్పించింది.జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) 1974-78 మధ్య జరిపిన పరిశోధనల్లో మంగంపేట, అనంతరాజుపేట గ్రామాల్లో 72 మిలియన్ టన్నుల బూడిద రంగు బెరైటీస్ నిల్వలు ఉన్నట్లు తేలింది. ఈ రకమైన బెరైటీస్ ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైనది కావడంతో భావి తరాల పరిశోధనల కోసం 36 ఇన్‌టు 30 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న మైనింగ్ ప్రాంతాన్ని 1982లో జాతీయ స్మారక చిహ్నంగా జీఎస్ఐ గుర్తించింది. ఆ గుర్తించిన ప్రాంతంలో.. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)కి చెందిన 0.22 ఎకరాల భూమి, వైఎస్ రాజారెడ్డికి చెందిన శ్రీవిజయలక్ష్మి మినరల్ ట్రేడింగ్ కంపెనీ లీజులో ఉన్న 0.05 ఎకరాల భూమి(సర్వే నంబరు 70/3,5) ఉన్నాయి. ఈ స్థలాన్ని మైనింగ్ చేయకుండా భద్రపరిచే బాధ్యతను ఏపీఎండీసీకి అప్పగించారు. ఆ కంపెనీ లీజు 1986 డిసెంబరు 11తోనే ముగియగా.. ఏపీఎండీసీ లీజు కూడా 2004 జూలై 19న ముగిసింది. అయితే జీఎస్ఐ స్మారకంగా గుర్తించిన ప్రాంతంలోనే గాక.. చుట్టుపక్కల కూడా పెద్ద ఎత్తున అక్రమంగా తవ్వేయడంతో స్మారక చిహ్నంగా గుర్తించిన ప్రాంతం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని సభాసంఘం పేర్కొంది. జాతీయ స్మారకం ఏర్పాటుకు జీఎస్ఐ నిధులివ్వకపోవడంతో ఆ ప్రాంతానికి రక్షణ కరువైందని, దీంతో విచ్చలవిడిగా అక్రమ తవ్వకాలు చేపట్టారని నివేదికలో స్పష్టం చేసింది.మంగంపేటలో నియమితులైన నాటి మైనింగ్ శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం.. 1990 జనవరి 13-15 మధ్య కేవలం మూడు రోజుల్లో సుమారు 50 వేల టన్నుల బెరైటీస్ ను అక్రమంగా తవ్వి తరలించేశారు. ఈ విషయంలో రాజారెడ్డికి ఏపీఎండీసీ కూడా సహకరించింది 0

# సినిమా



# తెల్ల జామ, ఎర్ర జామ.. హెల్త్‌కి ఏది బెస్ట్?

మధుమేహంతో బాధపడేవారు ఎర్ర జామ తినాలా? లేదా రోగ నిరోధక శక్తి కోసం తెల్ల జామ తీసుకోవాలా? ఇటువంటి సందేహాలు చాలామందికి ఉంటాయి. ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఆదర్శ గౌడ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ రెండు రకాల జామకాయలు మన శరీర అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయి. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు ఎలా మేలు చేస్తుంది? తెల్ల జామ మహిళల ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? ఈ రెండు రకాల జామకాయల మధ్య ఉన్న పోలికలు, భేదాలేంటో తెలుసుకుందాం..తెల్ల జామ: రోగ నిరోధక శక్తికి రారాజు

జామకాయ ఏ రంగులో ఉన్నా దానిలోని పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అయితే, మీరు తీసుకునే జామకాయ రకం మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. తెల్ల జామకాయలు ఎంతో రుచిగా, తీయగా ఉంటాయి. వీటిలో స్టార్చ్, గింజలు మరియు చక్కెర శాతం ఎక్కువే. ఇందులో ఉండే విటమిన్ సీ రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో అత్యుత్తమంగా పనిచేస్తుంది.

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో తెల్ల జామ సహాయపడుతుంది. ఇది చర్మ కణాలకు హైడ్రేషన్‌ని అందించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో తోడ్పడతాయి.ఎర్ర జామ: షుగర్ పేషెంట్లకు వరం





ఎర్ర జామకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, చక్కెర మరియు స్టార్చ్ తక్కువగా ఉంటాయి. ఇందులోని ఎరుపు రంగుకు కారణం 'లైకోపీన్' అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఎర్ర జామ చాలా మంచిది. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు రక్షణగా నిలుస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విటమిన్ ఏ మరియు ఒమేగా-3, 6 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జామకాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతుంటే, జామ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే, ఏదైనా శస్త్రచికిత్స జరిగిన తర్వాత వెంటనే జామ పండ్లు తినకూడదు, ఎందుకంటే ఇది రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది మరియు గాయం మానడం ఆలస్యం కావచ్చు. ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తెల్ల జామ లేదా ఎర్ర జామను ఎంచుకోండి. తెల్ల జామ రోగ నిరోధక శక్తికి బెస్ట్ అయితే, ఎర్ర జామ డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సహజ సిద్ధమైన ఈ జామ పండ్లతో మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి!

# చివరి రోజుల్లో ఒంటరిగా నరకం చూసిన నిర్మలమ్మ

తెలుగు సినిమా రంగంలో బామ్మ పాత్రలకు చిరునామాగా నిలిచారు నిర్మలమ్మ, ఒక అద్భుతమైన నటీమణి. ఆమె సుదీర్ఘ సినీ ప్రస్థానంలో తరతరాల అగ్రనటులైన ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబు, కృష్ణ వంటి వారి నుండి చిరంజీవి, బాలకృష్ణ వరకు, చివరికి రజినీకాంత్, కమల్ హాసన్ వంటి ఇతర భాషా చిత్రాలలోనూ అమ్మ, అత్త, బామ్మ పాత్రలలో నటించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. బామ్మ పాత్ర అనగానే ప్రతి దర్శకుడు, నిర్మాతకు వెంటనే గుర్తుకు వచ్చే పేరు నిర్మలమ్మదే. ఆమె సినీ ప్రస్థానంలో కులగోత్రాలు చిత్రం ఒక మైలురాయి. ఈ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు తల్లిగా నటించి, కులం కాని అమ్మాయిని పెళ్లి చేసుకున్న కొడుకును ఇంట్లోకి రానివ్వని భర్త (గుమ్మడి) కారణంగా నలిగిపోయే తల్లి పాత్రలో ఆమె చూపిన అభినయం ప్రేక్షకుల హృదయాలను కలచివేసింది. అలాగే, గ్యాంగ్ లీడర్లో చిరంజీవి బామ్మగా, చిన్నరాయుడులో వెంకటేష్ బామ్మగా ఆమె నటన తెలుగు సినిమా చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.తమిళ నటి మనోరమ తరహా పాత్రలు తెలుగులో ఆమెకు ప్రత్యేక గుర్తింపుని తెచ్చిపెట్టాయి. నిర్మలమ్మ 1927లో కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో గంగమ్మ, కోటయ్య గంగమ్మ దంపతులకు తొమ్మిదో సంతానంగా జన్మించారు. ఆమె పెదనాన్న రంగస్థల నటులు కావడం వల్ల చిన్నతనం నుండే నాటకాలపై అపారమైన ఆసక్తి పెంచుకున్నారు. పాఠశాల విద్యను పదో తరగతి వరకు కొనసాగిస్తూనే, నాటకాలకు అవసరమైన వాచకం, భావం కోసం రామాయణ మహాభారతాలను ఆపోసన పట్టారు. ఆనాటి బందరు నాటకాలకు పెద్ద పేరు పొందిన ప్రాంతం కావడంతో, ఆమెకు రంగస్థల అనుభవం లభించింది.ఆమె జీవితంలో అనేక ఒడిదుడుకులు, కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, తన కళ పట్ల అంకితభావంతో ముందుకు సాగారు. పిల్లలు లేకపోవడంతో ఓ కూతురిని దత్తత తీసుకొని పెంచి పెళ్లి చేశారు నిర్మలమ్మ. చివరి రోజులో అనారోగ్యంతో బాధపడ్డారు నిర్మలమ్మ. అయితే నిర్మలమ్మకు హైదరాబాద్ లో ఒక ఇల్లు, చెన్నైలో ఒక ఇల్లు ఉంది.. అయితే చెన్నైలో ఉన్న ఇంట్లో కూతరు ఉండేది. కాగా చివరి రోజుల్లో నిర్మలమ్మ దగ్గర ఇద్దరు పనివాళ్లను ఉంచి కూతురు(దత్తపుత్రిక) భర్తతో కలిసి చెన్నైలో ఉండేది. కూతురు ఉన్నా లేనట్టే అనాథలా ఆఖరి జీవితం గడిపారు. చివరి రోజుల్లో లేచి నడవలేని స్థితిలో ఉండేవారు నిర్మలమ్మ. ఎవ్వరూ పట్టించుకోక చాలా ఇబ్బందిపడ్డారట నిర్మలమ్మ. ఒక రోజు నిర్మలమ్మను చూడటానికి రమా ప్రభ ఇంటికి వెళ్ళినప్పుడు ఆమె పరిస్థితి చూసి కన్నీళ్లుపెట్టుకున్నారట.. రమా ప్రభానే నిర్మలమ్మ ఇంటిని శుభ్రం చేసి ఆమెకు వండిపెట్టిందట. చివరికి ఒంటిగా ఉంటూ.. లేవలేని స్థితిలో 2009లో దీన స్థితిలో నిర్మలమ్మ మరణించారు.



# డిన్నర్ చేసిన తర్వాత పండ్లు తింటున్నారా?

పండ్లు ఆరోగ్యానికి వరప్రసాదాలు అనడంలో సందేహం లేదు. కానీ, వాటిని తినే 'సమయం' కూడా మన జీర్ణశక్తిని ప్రభావితం చేస్తుంది. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎందుకు వస్తాయి? అసలు పండ్లు జీర్ణం కావడానికి ఎంత సమయం పడుతుంది? ఆరోగ్య నిపుణుల సలహాల ప్రకారం, మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పండ్లను ఎప్పుడు తీసుకోవాలి?సాధారణంగా పండ్లు మన శరీరంలో 20 నుంచి 40 నిమిషాల వ్యవధిలోనే జీర్ణం కావాలి. కానీ, మనం కడుపునిండా భోజనం చేసిన తర్వాత పండ్లను తింటే, అప్పటికే కడుపులో ఉన్న కొవ్వులు, కార్బోహైడ్రేట్లను అరిగించే పనిలో జీర్ణవ్యవస్థ బిజీగా ఉంటుంది. దీనివల్ల పండ్లు జీర్ణాశయంలోనే ఎక్కువ సేపు నిలిచిపోతాయి. ఈ జాప్యం వల్ల పండ్లలోని సహజ చక్కెరలు పులిసిపోయి, కడుపు ఉబ్బరం, గ్యాస్, అధిక తేన్పులు వంటి అసౌకర్యాలకు దారితీస్తాయి.

ఏ పండ్లు తినాలి?

ముఖ్యంగా ఆపిల్స్, మామిడి పండ్లు, పుచ్చకాయల వంటి వాటిలో 'ఫ్రక్టోజ్' అనే సహజ చక్కెర ఎక్కువగా ఉంటుంది. మీ జీర్ణవ్యవస్థ ఈ చక్కెరను సరిగ్గా గ్రహించలేకపోతే, అది పేగుల్లోనే ఉండిపోయి పులిసిపోతుంది. ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ లేదా సున్నితమైన జీర్ణవ్యవస్థ కలిగిన వారు రాత్రి వేళ పండ్లకు దూరంగా ఉండటమే మంచిది.

సరైన సమయం..

జీర్ణక్రియ సజావుగా సాగాలంటే భోజనంతో కలిపి పండ్లను తీసుకోవడం మానేయాలి. భోజనానికి ఒక గంట ముందు పండ్లు తింటే, అవి అప్పటికే జీర్ణమై శరీరానికి పూర్తి



పోషకాలను అందిస్తాయి.

సాయంత్రం వేళల్లో చిరుతిళ్లు తినే బదులు పండ్లను తీసుకుంటే అద్భుతంగా ఉంటుంది. ప్రతి ఒక్కరి జీర్ణశక్తి భిన్నంగా ఉంటుంది. కాబట్టి, మీ శరీరానికి ఏ సమయం సెట్ అవుతుందో గమనించుకుని పండ్ల సమయాన్ని నిర్ణయించుకోండి.

పండ్లు తినడం ఆరోగ్యమే, కానీ వాటిని తినే పద్ధతిని మార్చుకుంటేనే ఆ ఆరోగ్యం సంపూర్ణంగా అందుతుంది. భోజనం తర్వాత పండ్లను తినే అలవాటు ఉంటే, దానిని మానుకుని, విడిగా తీసుకుని చూడండి.. మీ జీర్ణవ్యవస్థలో వచ్చే మార్పును మీరే గమనిస్తారు!

# గుజరాత్ వర్సెస్ రాజస్థాన్ మ్యాచ్ రిజల్ట్ డిసైడ్ చేసేది ఆ 5 ఓవర్లే..!




ఐపీఎల్ తుది పోరుకు సమయం ఆసన్నమవుతోంది. ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లగా, ఇప్పుడు రెండో ఫైనలిస్ట్ ఎవరో తేల్చుకునేందుకు ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. ఎలిమినేటర్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఘనవిజయంతో ఊపుమీదున్న రాజస్థాన్‌కు, క్వాలిఫయర్-1 లో ఎదురైన పరాభవాన్ని మర్చిపోయి పుంజుకోవాలని చూస్తున్న గుజరాత్‌కు మధ్య ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది.రాజస్థాన్ రాయల్స్ 'రాయల్' జోరు.. ఎలిమినేటర్ విజయం ఇచ్చిన ఊపు..! ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై సాధించిన అద్భుత విజయం రాజస్థాన్ రాయల్స్ శిబిరంలో కొండంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ "డూ ఆర్ డై" (గెలిస్తేనే ముందడుగు) పోరుకు సంజూ శాంసన్ సేన సర్వసన్నద్ధమైంది. ముఖ్యంగా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అత్యంత పటిష్టంగా కనిపిస్తున్న రాజస్థాన్, ఈ మ్యాచ్‌లో గెలిచి ఎలాగైనా ఫైనల్లో ఆర్సీబీతో తలపడాలని పట్టుదలతో ఉంది.

వయసు 15 ఏళ్లే.. కానీ విధ్వంసం ప్రపంచస్థాయి! వైభవ్ సూర్యవంశీ సంచలనం..

రాజస్థాన్ జట్టుకు ఇప్పుడు అతిపెద్ద బలం వారి 15 ఏళ్ల యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. నిన్న సన్‌రైజర్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఈ కుర్రాడు సృష్టించిన శివతాండవం అంతా ఇంతా కాదు. కేవలం 29 బంతుల్లోనే 12 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 97 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ కారణంగానే రాజస్థాన్ భారీ స్కోరు సాధించి, హైదరాబాద్‌ను 40 పరుగుల తేడాతో ఓడించగలిగింది. గుజరాత్ బౌలర్లకు కూడా ఈ కుర్రాడిని అడ్డుకోవడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారింది.ఒత్తిడిలో గుజరాత్ టైటాన్స్.. గిల్ సేన వ్యూహాలు పారుతాయా?

మరోవైపు, లీగ్ దశలో అద్భుతంగా రాణించిన గుజరాత్ టైటాన్స్ జట్టు మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో 92 పరుగుల భారీ తేడాతో ఘోర పరాభవాన్ని చవిచూసింది. 255 పరుగుల భారీ లక్ష్య చేధనలో రాహుల్ తెవాటియా (68 పరుగులు) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ఫైనల్‌కు వెళ్లడానికి లీగ్ టేబుల్ పొజిషన్ వల్ల గుజరాత్‌కు మరో అవకాశం లభించినప్పటికీ, జట్టు ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిలో ఉంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ జట్టు రాజస్థాన్ రాయల్స్ విజయ పరంపరకు అడ్డుకట్ట వేయాలని సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది.

ముల్లాన్‌పూర్ పిచ్ ఎవరికి అనుకూలం? రాజస్థాన్‌కే అడ్వాంటేజ్!

న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ (ముల్లాన్‌పూర్ స్టేడియం) వేదికగా ఈ రెండో క్వాలిఫయర్ మ్యాచ్ జరగనుంది. ఇక్కడే రాజస్థాన్ రాయల్స్ తమ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడి విజయం సాధించడంతో, ఈ పిచ్, అక్కడి వాతావరణ పరిస్థితులపై ప్రత్యర్థి గుజరాత్ కంటే రాజస్థాన్‌కే ఎక్కువ అవగాహన ఉంది. ఈ హోమ్ కండిషన్ లాంటి వాతావరణం రాజస్థాన్‌కు బాగా కలిసివచ్చే అంశం. అటు బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్ కూడా అద్భుతమైన ఫామ్‌లో ఉండటం రాజస్థాన్ బలాన్ని రెట్టింపు చేస్తోంది.

తొలి ఐదు ఓవర్లలోనే మ్యాచ్ భవితవ్యం!

ఈ ఉత్కంఠభరిత మ్యాచ్ ఫలితం దాదాపు మొదటి ఐదు ఓవర్లలోనే తేలిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.